వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 03 జూన్ 2025


## యోగ, స్థల సేకరణ పరిశీలించిన కడప ఆర్డిఓ

**సిద్ధవటం జూన్ 2 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన సిద్ధవటం పురావస్తు శాఖ కోటలో యోగాంధ్ర, 2025, జిల్లా స్థాయి కార్యక్రమంలో భాగంగా సిద్ధవటంలో 5 తేదీన యోగ కార్యక్రమం నిర్వహించడానికి పురావస్తు శాఖ కోటలో గార్డెన్ స్థలాన్ని కడప ఆర్టీవో జాన్ ఇర్విన్ సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా కడప ఆర్టీవో మాట్లాడుతూ జూన్ 5వ తేదీ ఉదయం, 6 గం, నుండి 8 గంటల వరకు యోగాంధ్ర 2025 జిల్లాస్థాయి కార్యక్రమంలో భాగంగా కోట గార్డెన్ స్థలంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ యోగ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏవో, శంకరయ్య మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు, ఎంపీడీవో ఫణి రాజకుమారి, మండల ఆర్ ఐ ప్రసాద్ , విఆర్ఓ కేశవులు, వీఆర్ఏ వెంకటపతి పురావస్తు శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాల్లో ఆలిండియా 736 ర్యాంకు

**మదనపల్లి క్రైమ్ జూన్ 2 ప్రభాతవార్త.**

జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాలు మదనపల్లె వెంకటరెడ్డి సిద్ధార్థ విద్యార్థిని ఆల్ ఇండియా 730 ఆరోవ ర్యాంక్ సాధించి సత్తా చాటింది. సోమవారం ఉదయం విడుదల చేసిన ఫలితాల్లో దేదీప్య సాయి 736 వరకు సాధించింది. అలాగే అదే కళాశాల చెందిన తనుశ్రీ 2413వ ర్యాంకు సాధించినట్లు కరస్పాండెంట్ వెంకటరెడ్డి తెలిపారు. మదనపల్లి చరిత్రలోని మొట్టమొదటిసారి 1000 లో ర్యాంకు సాధించడం తమ కళాశాలకే సాధ్యమైందని వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇంతటి విజయాల కారకులైన విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులను వెంకట్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ హేమంత్ కుమారు లు అభినందించారు.




# యోగ తో సంపూర్ణ ఆరోగ్యం..






**కడప, జూన్ 2 : పభాతవార్త**

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని యోగా శిక్షకులు పేర్కొన్నారు. సోమవారం యోగాంధ్ర 2025 మాసోత్సవాల్లో భాగంగా జిల్లాలోని వివిధ మండలాలలో యోగ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ నెల 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర 2025 ప్రాముఖ్యతపై రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా జిల్లాలో వివిధ మండలాలు గ్రామాల్లో శిక్షణ తరగతులు నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల్లో ఈ కార్యక్రమాలు జరిగాయి.ప్రజలందరూ యోగా ఆవశ్యకతను తెలుసుకునేలా అవగాహన కల్పించారు. యోగాసనాలు వేయటం వల్ల కలుగు ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. యోగ వల్ల శరీరం దృఢంగా మారడంతో పాటు మానసిక వికాసం వెల్లివిరుస్తుందని ఎన్నో జబ్బులు తగ్గుతాయని నిరంతరం వ్యాయామం చేయడం చాలా మంచిదని యోగా శిక్షకులు పేర్కొన్నారు.అలాగే వివిధ మండలాల్లోని పాఠశాల విద్యార్థులకు యోగ పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆరుబయట ప్రాంగణాల్లో సూర్య నమస్కారాలు యోగ ఆసనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, యోగా శిక్షకులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదు దారులకు చట్టపరిధిలో న్యాయం చేయండి




**కడప, జూన్ 2 ప్రభాతవార్త**

జిల్లా పోలీసు కార్యాలయం" ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కు 184 పిటీషన్లు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన ఫిర్యాదు దారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" ( పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం ) కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ జిల్లా నలు మూలల నుండి విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు పోలీసు సిబ్బంది ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. ప్రకాష్ బాబు, డి.టి.సి డీఎస్పీ అబ్దుల్ కరీం, మహిళా పి.ఎస్ డి.ఎస్పీ బాలస్వామి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు చైన్ స్నాచర్లు అరెస్ట్

- రూ.2.20లక్షల విలువైన 45 గ్రాములు చోరీ సొత్తు రికవరీ
- ఒంటరి మహిళలే లక్ష్యంగా నగలు చోరీ



**ప్రొద్దుటూరు క్రైం, జూన్ 2, ప్రభాతవార్త:**

ప్రొద్దుటూరు టౌన్ బొల్లవరంలోని వెంకటేశ్వర స్వామి గుడి వద్ద గల మరియు రాయల్ కౌంటి వద్ద చైన్ స్నాచింగ్ పాల్పడిన ఇద్దరు దొంగలను సోమవారం అరెస్టు చేసినట్లు 3వ పట్టణ ఇన్స్పెక్టర్ ఎ.గోవిందరెడ్డి తెలిపారు. రూరల్ పోలీసు స్టేషన్ నందు బంగారు నగల చోరీపై బాధితుల నుంచి ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేయడం జరిగింది. దర్గా సమీపంలోని సుందరాచార్ల వీధికి వెల్లే మలుపు వద్ద పబ్లిక్ రోడ్డులో అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ భావన పర్యవేక్షణలో టుటౌన్ ఎస్సై హనుమంతు తన సిబ్బందితో అరెస్టు చేయడం జరిగిందన్నారు. ముద్దాయిలు మర్రి జాషువా, మర్రి జయప్రకాష్లుగా గుర్తించి వారి వద్ద రూ.2.20లక్షలు విలువ గల 45 గ్రాములు నగలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వారిని అరెస్టు చేయడంలో కృషి చేసిన ఎస్సై హనుమంతు, వెంకటరెడ్డి, ఏఎస్సై శ్రీరాముల సుబ్బన్న, కానిస్టేబుళ్లు దస్తగిరి, సుబ్రమణ్యం, కుమార్, హోంగార్డు జనార్ధన్రెడ్డిలను అభినందించి రివార్డులకు పై అధికారులకు సిఫార్సు చేయడం జరిగిందన్నారు.

## భూమి కబ్జాను అడ్డుకున్న ఆలయ ఈవో

**బద్వేలు, జూన్ 2, ప్రభాత వార్త**



బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని శివాలయానికి చెందిన భూమిని కొంతమంది కబ్జాదారులు కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. వివరాలలో కెళితే మడకలవారిపల్లె రెవెన్యూ విలేజ్ లో సర్వే నెంబర్లు 982/1. 982/2 లలో 9ఎకరాల 72 సెంట్లు భూమి కలదు .ఆ భూమి కి శివాలయం చైర్మన్ పాటూరు శివ శంకర్ రెడ్డి ఆలయ ఈవో రామలింగారెడ్డి కొండ్రెడ్డి గంగిరెడ్డిలు సర్వే చేయించి శివాలయం భూమికి సంబంధించిన హద్దులు ఏర్పాటు చేసుకున్నారు. ఆ భూమి మున్సిపాలిటీ పరిధిలో ఉండడం ఆ భూమి విలువ కోట్లల్లో ఉండటంతో కబ్జాదారుల కన్ను పడింది. సోమవారం గుర్తు తెలియని వ్యక్తులు శివాలయం సంబంధించిన భూమి సుమారు 15 సెంట్లు ఆక్రమించేందుకు పునాదులు తీసి ఉంచారు. విషయం తెలుసుకున్న శివాలయం చైర్మన్ శివ శంకర్ రెడ్డి ఆలయ ఈఓ కలిసి సదరు స్థలాన్ని పరిశీలించి శివాలయం చెందిన భూమిగా నిర్ధారించి పునాదుల పై మట్టి వేయించి యధా ప్రకారం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రామలింగారెడ్డి చైర్మన్ శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ శివాలయం సంబంధించిన భూమిలో ఎటువంటి ఆక్రమణలు చేయాలని చూసినా కట్టడాలు నిర్మించిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

### ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంపై

## ప్రజలలో అవగాహన కల్పించాలి.



**రాయచోటి, జూన్ 02 ప్రభాత వార్త**

ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంపై ప్రజలలో అవగాహన కల్పించాలని, సోలార్ ప్యానల్స్ ఇన్స్టాలేషన్ ఖర్చు మరియు సబ్సిడీలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించి రిజిస్ట్రేషన్లు పెంచాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో విద్యుత్ శాఖ ఎస్ ఈ, ఈఈలు, నెడ్క్యాప్ సిబ్బంది, జిల్లాలో సోలార్ ఇన్స్టాల్ చేసే వెండర్లు, తదితరులతో అన్నమయ్య జిల్లాలో సీఎం సూర్య ఘర్ పథకం అమలుపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ. జిల్లాలో పీఎం సూర్యఘర్ పథకం ద్వారా సోలార్ పవర్ ఇన్స్టాల్ చేసుకోవాలనుకునే రిజిస్ట్రేషన్లు పెరగాలని విద్యుత్ శాఖ సిబ్బందిని, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. పీఎం సూర్యఘర్ పథకంపై ప్రజలలో అవగాహన కల్పించాలని దానికి సంబంధించిన కార్యాచరణ రూపొందించాలని విద్యుత్ శాఖ సిబ్బందిని ఆదేశించారు. ఎస్సీ మరియు ఎస్టీ లబ్ధిదారులకు ప్రత్యేకంగా నూతన విధానాన్ని తీసుకురానున్నందున బీసీలు మరియు ఓసీల మీద దృష్టి సారించాలని వారి దగ్గర నుండి వీలైనన్ని ఎక్కువ రిజిస్ట్రేషన్లు చేయించాలని ఆదేశించారు. సోలార్ ప్యానల్ ఇన్స్టాలేషన్ వెండర్లు మరియు నెడ్ క్యాప్ వారు సమన్వయం చేసుకొని ప్రజలకు అర్థమయ్యేలా పథకంపై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యమంత్రివర్యులు ప్రజల నుంచి విద్యుత్ శాఖ పై తీసుకునే అభిప్రాయాలను విద్యుత్ శాఖ సిబ్బందితో చర్చిస్తూ.... ప్రజలలో విద్యుత్ శాఖ పట్ల మంచి అభిప్రాయం ఉండేలా, ఏఈలు ఎనర్జీ అసిస్టెంట్లు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్పీడీసీఎల్ శాఖ ఈఈలు, డీఈలు, ఏడీఏలు, ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల్లో ప్రధాని చిత్రపటాన్ని ఉంచాలి

**భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్**

**వేంపల్లి: జూన్ 2 (ప్రభాత వార్త):**



కేంద్ర ప్రభుత్వం ప్రజలకు రేషన్ షాపుల ద్వారా ఉచితంగా ఇస్తున్న సందర్భం లో రేషన్ షాపుల్లో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటం ఉండేలా చర్యలు తీసుకోవాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు స్థానిక భాజపా నాయకులతో కలసి తహసీల్దార్ హరినాధ రెడ్డి కి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మీడియా తో మాట్లాడుతూ 2020లో కరోనా కారణంగా ఏ ఒక్కరూ పస్తులు ఉండకూడదనే ఉద్దేశం తో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఉచితంగా ప్రతిఒక్కరికి ఐదుకేజీల చొప్పున ఉచితంగా బియ్యాన్ని అందిస్తున్నారని చెప్పారు. అందుకు కృతజ్ఞత గా రేషన్ షాపుల్లో మోడీ చిత్రపటం ఉండేలా చూడాలని తహసీల్దార్ ని కోరినట్లు చెప్పారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలతో పాటు నరేంద్ర మోడీ చిత్రపటం ఉండేలా ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరడమైనది అని అన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని కోరినట్లు తెలిపారు ఈ కార్యక్రమం లో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె. రామచంద్రరెడ్డి, రంగారెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మునగల చంద్ర, ఎర్రబోయిన రవి యాదవ్, దొంతు సంతోష్, సురేష్, మోహన్ ,ముంటిమడుగు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### టీబీ వ్యాధి నివారణ పై దేశవ్యాప్తంగా

## వందరోజులు అవగాహన ప్రచారం

**అడిషనల్ ఎస్పీ రాంనాథ్ హెగ్డే**



**రాజంపేట అర్బన్, జూన్2 ప్రభాతవార్త:**

ప్రధానమంత్రి టీబీ ముక్తా భారత్ అభియాన్ ద్వారా వందరోజుల ప్రచార కార్యక్రమాన్ని రాజంపేట అడిషనల్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ మనోజ్ హెగ్డే సోమవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ప్రచార అవగాహన సదస్సులపై వాల్ పోస్టర్లను ఆయన అధికారులతో కలిసి ఆవిష్కరించారు. 100 రోజులు అన్ని హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్ లో టీబీ పైన అవగాహన సదస్సులు, 60 సంవత్సరాలు పైబడిని వారిని, షుగర్ ,బీపీ ,ఆల్కహాల్, ధూమపానం అలవాటు ఉన్న వారిని, బిఎంఐ , హెచ్ఐవీ వున్నవారిని, గత 5 సంస్థరాలు టీబీ పేషెంట్స్ ని స్క్రీన్ చేస్తారన్నారు. ఎవరికైనా వ్యాధి లక్షణాలు లు ఉంటే గల్లా పరీక్షలు లు, ఎక్స్రేలు చేయించి వ్యాధి నిర్ధారణ అయితే ట్రీట్మెంట్ స్టార్ చేస్తారన్నారు. టీబీ వ్యాధి లక్షణాలు రెండు వారల మించి దగ్గు రావడం, రాత్రి పూట జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగడం, ఛాతి లో నొప్పి,హేమోపిష్టిసిన, అలసట, శ్వాస ఆడకపోవడం,చమట పట్టడం, మెడలో వాపు. ఈ లక్షణాలు వున్నవారు వెంటనే గల్లా పరీక్షలు చేయించు కోవాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శేఖర్ కోరారు. ఈ కార్యక్రమం లో టీబీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శరత్,డాక్టర్ లక్ష్మి ప్రసన్న, డాక్టర్ వికాస్, డాక్టర్ అశోక్, డాక్టర్ స్నేహ, టీబీ సూపెర్వైసోర్ జయప్రకాశ్, శివరాం, జగన్ పాల్గొన్నారు.

## వీరభద్రుడికి విశేష పూజలు

**చాపాడు. జూన్ 2. ప్రభాతవార్త..**



మండలంలోని అల్లాడుపల్లె వీరభద్రస్వామి దేవస్థానం ప్రముఖ పుణ్యక్షేత్రం శివరాత్రి ఉత్సవాలు జరిగే శైవ క్షేత్రాలలోప్రసిద్ధి చెందినది. ప్రతి సోమవారం స్వామివారికి అర్చకులు పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తుంటారు . దేవస్థానం నందు భద్రకాళి సమేత వీరభద్ర స్వామి, కేదారేశ్వరుడు కొలువై ఉన్నాడు. ప్రముఖ కాలజ్ఞాన వేత్త శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి స్వయంగా శిల్పం చెక్కి ప్రతిష్టించిన ప్రముఖ దేవస్థానం కొలిచే భక్తుల కొంగు బంగారం వెలిసిన వీరభద్ర స్వామి దర్శనం కోసం ప్రతి సోమవారం వేలాదిగా భక్తులు తరలి వస్తుంటారు. భక్తులకు దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడుతుంటారు. అల్లాడుపల్లె గ్రామానికి చెందిన రాసుపల్లె పెద్ద వెంకట వీరారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి సోమవారం జరిగే అన్నదాన కార్యక్రమానికి దాతలు సహకరించాలని ఉత్సవ కమిటీ చైర్మన్ పెరుగు వీరనారాయణ యాదవ్ కోరారు.

### పాలిటెక్నిక్ పరీక్ష ఫలితాల్లో శ్రీ సాయి కళాశాల

# విద్యార్థుల విజయకేతనం

**రాయచోటి జూన్ 02 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని శ్రీ సాయి పాలిటెక్నిక్ కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థులు తాజా ఎస్బిటెట్ పరీక్షా ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభను కనబర్చారు. అత్యధిక ఉత్తీర్ణత సాధిస్తూ కళాశాలకు ఖ్యాతి తీసుకువచ్చారని శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం నుండి మేఘన 91 తో మొదటి ర్యాంకు, నాగమణి 87 తో రెండవ ర్యాంకు, సాజియా 86.54 తో మూడవ ర్యాంకుసాధించారని చెప్పారు.అలాగే ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం నుండి టి. గౌతమి 95 తో మొదటి ర్యాంకు, స్వరూప లహరి 93 తో రెండవ ర్యాంకు,జి. గౌతమి 92 తో మూడవ ర్యాంకుసాధించి తమ ప్రతిభను చాటారని తెలిపారు.అత్యుత్తమ ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపకులను కూడా అభినందించిన డాక్టర్ సుధాకర్ రెడ్డి, విద్యార్థుల ప్రతిభకు దోహదపడేలా కళాశాలలో అన్ని రకాల మౌలిక వసతులు, ఉద్యోగ అవకాశాలకు దారితీసే శిక్షణలతో సహా అన్ని అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకితభావంతో కృషి చేయాలని, క్రమశిక్షణతో ఉన్నత స్థాయిలో ఎదగాలని సూచించారు. ఈ విజయం మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, పాలిటెక్నిక్ ఇంచార్జ్ వి. ప్రతాపరావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు హర్షపూర్వకంగా అభినందించారు.









## వేరుశెనగ విత్తనకాయలు మంజూరు

**నిమ్మనపల్లె, జూన్ 2 ప్రభాతవార్త :**

నిమ్మనపల్లె మండలానికి 2025ఖరీప్సీజన్కు సంబంధించి 1105క్వింటాళ్ళ వేరుశెనగ విత్తనకాయలు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు వ్యవసాయ అధికారి మురళీమోహన్ సోమవారం తెలిపారు. మండలంలో దాదాపు 2500ఎకరాల్లో వేరుశెనగ సాగుకు రైతులు సిద్ధం అవుతున్నారు. ఈ నేపథ్యంలో 305క్వింటాళ్ళ కె-6రకం, నారాయణీ-800క్వింటాళ్ళ విత్తనకాయలు నిమ్మనపల్లెకు చేరాయన్నారు. 40శాతం సబ్సిడీతంఓ 30కిలోల విత్తనకాయలను రూ.1674చొప్పున రైతులకు అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలు అందింన వెంటనే విత్తనకాయలు పంపిణీ ప్రారంభిస్తామని తెలిపారు. విత్తనకాయలు అవసరమైన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో ఆధార్, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్ తీసుకుని వెళ్ళి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

## ఫిర్యాదులు స్వీకరించిన తహసీల్దార్

**దువ్వూరు, జూన్ 02, ప్రభాతవార్త:**



స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ వర్గాల, ప్రజల నుంచి పలు ఫిర్యాదులను స్వీకరించారు. ఎక్కువ మంది రైతులు రీ సర్వేలో తమకు అన్యాయం జరిగిందని వాటిని సరిదిద్దాలని కోరారు. గతంలో జరిగిన సర్వేలోనూ ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో కూడ తమకు కష్టాలు ఎదురౌతున్నాయని సానుకూల దృష్టితో తమ సమస్యలను పరిష్కరించాలని రైతులు కోరారు. అలాగే పలు కుల ఆదాయ ధృవీకరణ పత్రాల కొరకు ధరఖాస్తులు అందుకున్నారు. అనంతరం వీఆర్వోలచే సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ధరఖాస్తులను నిర్ణీత గడువులోగా విచారణ జరిపి నివేదిక ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోండి

బద్వేలు అర్బన్,జూన్ 2, ప్రభాతవార్త

పట్టణంలోని 4, రోడ్స్ సర్కిల్ శేఖర్ హాల్ పక్కన ఉన్న బంగారు సీనయ్య హాస్పిటల్ లో ఈ నెల 4వ తేదీ ఉచిత థైరాయిడ్ క్యాంపు నిర్వహించనున్నట్లు హాస్పిటల్ నిర్వాహకులు బంగారు సీనయ్య, వైద్యులు రాహుల్ లో సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 7 గంటల నుండి 12:00 వరకు ఈ క్యాంపులో థైరాయిడ్ టెస్టులు ఉచితంగా చేయనున్నట్లు తెలియజేశారు

### పట్టణాల్లో 2 గ్రామాల్లో 3 సెంట్లు

## ఇంటి స్థలాలు ఇవ్వాలి



బ్రహ్మంగారిమఠం జూన్ 2 ప్రభాతవార్త..

పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలము ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు రెండు ఎకరాల సాగు భూమి, టిడ్కో ఇల్లు పంపిణీ చేయాలని, సూపర్ సిక్స్ పథకాల అమలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ మరియు అఖిల భారత యువజన సమాఖ్య తి్రస్త్రీ అధ్వర్యంలో సోమవారం బి.మఠం డిప్యూటీ తహశీల్దారు జాన్సన్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ సీనియర్ నాయకులు నారాయణ, తి్రస్త్రీ జిల్లా అధ్యక్షులు పెద్దుళ్లపల్లి ప్రభాకర్ లు మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు ఎన్నికలముందు ఇండ్లుఇస్తాం, ఇంటిస్థలంఇస్తాం, రేషన్ కార్డుతో పాటు మౌలిక సదుపాయాలైన రోడ్లు, కాలువలు, వీధిలైట్లు, 24 గంటలు త్రాగునీరు అందిస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలతో ఓట్లు దండుకొని అధికారంలోకి రాగానే ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలిచ్చి ప్రజలు ప్రజా సమస్యలను పూర్తిగా పక్కకు నెడుతున్నారని వారు ఆరోపించారు. దశాబ్దాల తరబడి పేదలు సొంత ఇంటి కల నెరవేర్చుకోవడం కోసం అధికారులు అధికార పార్టీ నేతల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్న ఫలితం దక్కడం లేదన్నారు. భూమిలేని నిరుపేదలకు రెండు ఎకరాల సాగు భూమి ఇవ్వాలన్నారు. పేదలకు ఇంటి స్థలం ఇవ్వడానికి నిరాకరిస్తున్న అధికారులు కళ్ళముందే విలువైన ప్రభుత్వ వంక వాగు, చెరువు, రస్తా, అసైన్డ్, దేవాదాయ, ఈనామ్ , వక్ఫ్, అటవీ భూములు చివరకు స్మశానాలు కూడా వదలకుండా ఆక్రమించి అమ్ముకునే డీకేటి మాఫియా కొమ్ము కాస్తున్నారన్నారు. సూపర్ సెక్స్ పథకాలను కూడా కచ్చితంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చేజర్ల రవి యువకులు లోకేష్,సుజన్,సురేంద్ర లు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిస్తే చర్యలు తప్పవు

బద్వేలు, జూన్ 2, ప్రభాతవార్త

బద్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు సి ఐ రాజగోపాల్ ,ఎస్ఐ సత్యనారాయణ లు తెలిపారు. ఈ మేరకు పట్టుబడిన ముగ్గురిని బద్వేల్ కోర్టు నందు హాజరు పరచగా వారికి జడ్జి ముకేష్ కుమార్ కోర్టు వారు 4 రోజులు జైలు శిక్ష విధించినట్లు వారు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కావున ప్రతి వాహనదారుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## కళ్యాణ వెంకటేశ్వర స్వామి శయనోత్సవం

రామసముద్రం జూన్ 2 ప్రభాతవార్త

రామసముద్రం మండలంలోని మినికి గ్రామంలో శ్రీ కళ్యాణవెంకటేశ్వర స్వామి వారికి పలు పూజలు నిర్వహించారు. సోమవారం మినికి గ్రామం లో అత్యంత వైభవంగా శ్రీదేవి భూదేవి సమేతంగా గ్రామ పురవీదుల్లో వసంతోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉదయం స్వామివారికి , వసంతోత్సవం, చక్రస్నానం మహామంగళ హారతి, సాయంత్రం ద్వాజారోహణము ప్రసాద వినియోగం శయనోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.స్వామి ఊరేగింపు వాయిద్యాలు నడుమ జరిగింది. పిల్లలు పెద్దలు,మహిళ లు కేరింతలు కొడుతూ రంగులు చల్లుకుంటూ ఊరేగింపు నిర్వహించారు ఈ వేడుకలు తిలకించడానికి మండలంలో నిభక్తులు ప్రజలు తరలివచ్చారు.ఈ కార్యక్రమం లో మినికి గ్రామస్థులు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ బట్టర్, ఆగమికులు త్రివిక్రమ్ పాల్గొన్నారు.

## నక్కలపల్లి లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు.



చిట్వేలి, జూన్ 2,ప్రభాతవార్త:

మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో సోమవారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు భారీ విగ్రహాన్ని గ్రామస్తులు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగు యువ నటుడు ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుని కుమారుడు నారా రోహిత్ ఆవిష్కరించారు. నటునిగా, ముఖ్యమంత్రిగా తెలుగు రాష్ట్ర ప్రజలకు ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని వారు కొనియాడారు. కార్యక్రమంలో కూడా చైర్మన్ రైల్వే కోడూరు టిడిపి పార్టీ ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు, రాష్ట్ర ఖాదీ బోర్డు చైర్మన్ కె కె చౌదరి, రాష్ట్ర సాంస్కృతిక విభాగ అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్, ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు,గుండయ్య,స్థానిక సర్పంచ్ ప్రతినిధి మద్దిన చంద్రమోహన్ నాయుడు,గిరి, దశరథ, స్థానిక కూటమి నాయకులు లారీ సుబ్బరాయుడు, బాలు రామాంజనేయులు నాయుడు,కాకర్ల నాగార్జున, కాకర్ల కోటి మరియు స్థానిక కూటమి నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భాకరాపేట మద్యం షాపులో చోరి

సిద్దవటం జూన్ 2 ప్రభాతవార్త :



మండలంలోని భాకరాపేట గ్రామ శివారులో ఉన్న శ్రీకృష్ణ మద్యం షాపులో ఆదివారం రాత్రి చోరీ జరిగిందని ఎస్ఐ మహమ్మద్ రఫీ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం సిద్దవటం పోలీసు స్టేషన్లో ఎస్ఐ మాట్లాడుతూ భాకరాపేట కు చెందిన మద్యం షాపును పరిశీలించామన్నారు. అక్కడ ఉన్న యజమాని రామసుబ్బారెడ్డిని విచారించగా తమ షాపులో రూ.30 వేలు విలువచేసే మద్య బాటిళ్లు, క్యాష్ కౌంటర్ లో ఉన్న రూ. 5వేలు నగదును అపహరించారన్నారు. దీంతో తాము అక్కడ ఉన్న సీసీ ఫుటేజ్ను పరిశీలించామని గుర్తు తెలియని వ్యక్తి షాపుకు ఉన్న తాళాలను పగులగొట్టి మద్యం బాటిళ్ల అట్ట తన ముఖానికి అడ్డు పెట్టుకొని లోని ప్రవేశించారని, క్యాష్ కౌంటర్లో ఉన్న డబ్బుతో పాటు, మద్యం బాటిళ్లు తీసుకొని వెళ్లినట్లు కనిపించిందన్నారు. రామసుబ్బారెడ్డి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, రెండు స్పెషల్ టీమ్లను ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని ద్విచక్ర వాహనం ఢీ

### - శతావధాని నరాల రామారెడ్డి భార్య మృతి

ప్రొద్దుటూరు క్రైం, జూన్ 2, ప్రభాతవార్త:

శతావధాని నరాల రామారెడ్డి భార్య సరోజమ్మ(70)ను గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకోగా సోమవారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు పోలీసులు అందజేశారు. వైఎంఆర్ కాలనీలో నివాసం ఉంటున్న శతావధాని భార్య వీధిలో వాకింగ్ చేస్తుండగా గుర్తు తెలియని బైక్ ఢీకొన్నట్లు పోలీసులు తెలిపారు. నరాల రామారెడ్డి భార్య సరోజమ్మ వైఎంఆర్ కాలనీలోని విహంగ-2 అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్నారు. వీరికి కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆదివారం రాత్రి సరోజమ్మ వీధిలో నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని బైక్ ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఆమెను జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలియడంతో కుటుంబ సభ్యులు, సన్నిహితులు ఆసుపత్రికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపరిచారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పలువురు ప్రముఖులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి రామారెడ్డిని ఓదార్చారు.

## రేపు "వెన్నుపోటు నిరసన"ను విజయవంతం చేద్దాం...



పీలేరు జూన్ 2 ప్రభాతవార్త:

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 4న వెన్నుపోటు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని పీలేరు వైకాపా శ్రేణులు అన్నారు. సోమవారం స్థానిక పిఎల్ఆర్ అపార్ట్మెంట్స్ వద్ద "చంద్రబాబు వెన్నుపోటు దినం ఖీ" గోడ పత్రికలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైకాపా శ్రేణులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను, మోసాలను ఎండగడుతూ, చంద్రబాబు చేసిన దౌర్జన్య కాండను, పేద ప్రజలను ప్రలోభాలకు గురిచేసి ఆచరణకు సాధ్యం కాని హామీలతో మోసగించిన చంద్రబాబు పాలనకు నిరసనగా రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, పీలేరు మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి సారథ్యంలో పీలేరు నియోజకవర్గంలో ఈనెల 4నా వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం జరగనుందని అన్నారు. కావున, పీలేరు మండలంలోని మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీ, ఎంపీటీసీలు, జడ్పిటిసి, వివిధ హోదాల్లోని అనుబంధ విభాగాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## రాష్ట్ర ప్రజలకు కూటమి పెద్దల వెన్నుపోటు



కె.వి పల్లి జూన్ 2 ప్రభాతవార్త:

ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి రాష్ట్ర ప్రజలకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, కూటమి పెద్దలు వెన్నుపోటు పొడిచారని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి. అన్నారు. సోమవారం ఆయన స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వెన్నుపోటు నిరసన దినం కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను అనేక ప్రలోభాలకు గురిచేసి మోసపూరిత హామీలతో దగా చేసిన కూటమి ప్రభుత్వ పాలన తీరుకు నిరసనగా పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ఈనెల 4న పీలేరులో తలపెట్టిన వెన్నుపోటు.దినం నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలు, ప్రజల్ని కోరారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను, మోసాలను ఎండగడుతూ రాష్ట్రంలో జరుగుతున్న దౌర్జన్య కాండను, తక్షసాధింపు పాలనను నిరసిస్తూ తలపెట్టిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని నిరసనను వ్యక్తం చేయాలన్నారు. ఎన్నికల్లో చెప్పిన సూపర్ సిక్స్ హామీలలో ఏ ఒక్కటిని అమలు చేయకపోగా, డైవర్షన్ పాలిటిక్స్ తో ప్రజల్ని మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీళ్ల భాస్కర్, బిడ్డల కేశవరెడ్డి, శివారెడ్డి,అబ్దుల్ కలీమ్, ఆనంద్, లక్ష్మీనారాయణ రెడ్డి, మహబూబ్ బాషా, ముని భాస్కర్, రవీంద్రనాథ్ రెడ్డి, రామకృష్ణా రెడ్డి, అశోక్ రెడ్డి, రఘు, సైఫుల్లా, మస్తాన్, అమిన్ పీర్, ఆషర్, ఇర్ఫాన్, రాజబాబు, లక్ష్మీనారాయణరెడ్డి, విశ్వనాధ, శ్రీనివాసులురెడ్డి తదితరులు.

## పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

మైదుకూరు, జూన్ 02, ప్రభాతవార్త:

భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సిపిఐ నాయకులు పేదలకు పట్టణ ప్రాంతాలలో 2 సెంట్లు ఇంటి స్థలం, గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు ఇంటి స్థలం, భూమిలేని పేద వ్యవసాయదారులకు 1 హెక్టారు ప్రభుత్వ భూమిని ఇవ్వాలని, ఎన్నికల హామీగా అమలు చేస్తామన్న సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని మైదుకూరు మండల తాసిల్దార్ రాజా సింహ నరేంద్ర గారికి సిపిఐ మరియు అనుబంధ ప్రజా సంఘాల నాయకులు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మరియు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ఒకటిన్నర సెంటు, పట్టణ ప్రాంతాలలో ఒక సెంటు ఇంటి స్థలాలు ఇవ్వగా నాటి ప్రతిపక్ష నాయకుడు, నేటి ముఖ్యమంత్రి మేం అధికారంలోకి వస్తే గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు ఇస్తామని, గత ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాలు ఏమాత్రం నివాస యోగ్యంగా లేవని చెప్పిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం కావస్తున్న పేద ప్రజల ఇంటి స్థలాల విషయంలో ఇంతవరకు ఎటువంటి చర్యలు లేవని ఇప్పటికైనా ఇంటి స్థలం ఇవ్వాలని అప్లై చేసుకున్న పట్టణ, గ్రామీణ పేద ప్రజలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని, భూమిలేని పేద వ్యవసాయదారులకు ఒక హెక్టారు ప్రభుత్వ భూమిని ఇవ్వాలని, ఎన్నికల హామీగా ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసనలను, ఆందోళనలను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి పి.శ్రీరాములు,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ( ఏఐకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, ఏఐటీయూసీ మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి ఆకుల వెంకట శివరామ్, సిపిఐ మండల నాయకులు షావలి, పీరయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు చేతన్, ప్రజా సంఘాల నాయకులు రమణయ్య, విజయరావు,రవి, చంద్ర,రవి, పేదలు పాల్గొనడం జరిగింది.



# సవతి తల్లి కూడా కుటుంబ పెన్షన్‌కు అర్హురాలే

### (తల్లి అను పదం చాలా విస్తృతమైనది-సుప్రీం కోర్టు)

బద్వేలు లీగల్, జూన్ 02 ప్రభాతవార్త :

దివంగత భారత వాయుసేన అధికారిణి 6 సంవత్సరముల వయసు నుండి పెంచిన సవతి తల్లికి పెన్షన్‌ను ఎందుకు నిరాకరిస్తున్నారని సుప్రీం కోర్టు ఇటీవల భారత వైమానిక దళాన్ని ప్రశ్నించింది. "ఒక బిడ్డ జన్మించి కొన్ని రోజుల లో లేదా నెలల్లో తల్లి దురదృష్టవశాత్తు ఏదో సంక్లిష్టత కారణంగా చనిపోయింది అనుకుందాం, తండ్రి మరో వివాహం చేసుకున్నాడు, ఆ సవతి తల్లి చిన్న వయసు నుండి బిడ్డకు పాలు ఇవ్వడం మొదలు సదరు బిడ్డ ఎయిర్ ఫోర్స్ లేదా నేవీ అధికారి అయ్యే రోజు వరకూ పెంచి పోషించింది. అయితే ఆమె తల్లి కాదంటారా?" అంటూ ధర్మాసనం ఐఎఫ్ తరుపు న్యాయవాదిని నిలదీసింది. సమస్యను పరిష్కరించడానికి పార్టీలకు సమయం అవసరమని కేసును వాయిదా వేసింది. "ఈ తరహా తులనాత్మక నిర్వచనం ఉన్న శాసనాలు, నియమాలు, నిబంధనలను పరిశీలించండి, న్యాయస్థానాలు వాటి అర్థాన్ని ఎలా విస్తరించాయో తెలుసుకోండి, ఈ విషయంలో ఉదారంగా ఎలా ఉండాలో కనుగొనండి" అంటూ ధర్మాసనం న్యాయవాదులకు సూచించింది. విచారణ సమయంలో భారత వైమానిక దళం తరుపున న్యాయవాది పింఛను తిరస్కరణను సమర్థిస్తూ జన్మనిచ్చిన తల్లి వేరని, సవతి తల్లి వేరని వాదించారు. పింఛను క్లెయిం చేయడానికి ఎవరు అర్హులు? అనే విషయంలో నిబంధనల ప్రకారం (1961 ఎయిర్‌ఫోర్స్ కోసం పెన్షన్ రెగ్యులేషన్స్) సుస్థిరమైన ప్రమాణాలు ఉన్నాయని ఆయన వాదించారు. నిబంధనలు రాజ్యాంగపరమైన ఆదేశాలు కాదని పేర్కొన్న ధర్మాసనం "ఇది భారత రాజ్యాంగంలో చెప్పిన విషయం కాదు, నిబంధనలు మీరు నిర్ణయించినవి, నిబంధన వెనుక ఉన్న హేతువు ఏమిటి? సాంకేతికంగా సవతి తల్లికి ప్రత్యేక పెన్షన్ లేదా కుటుంబ పెన్షన్‌ను ఏ ప్రాతిపదికన మీరు నిరాకరిస్తున్నారు? తెలుపవలసినదని ప్రశ్నించింది. తదనంతరం భారత వైమానిక దళం తరుపున న్యాయవాది సుప్రీం కోర్టు తీర్పులున్నాయని, ఉదాహరణకు సిఆర్‌పిసి సెక్షన్-125 సందర్భంలో సవతి కొడుకు నుండి పోషణ పొందే విషయంలో "తల్లి" స్థానంలో సవతి తల్లిని చేర్చలేమని సుప్రీం కోర్టు చెప్పిందని కూడా తెలిపారు. దీనిని ధర్మాసనం తిరస్కరిస్తూ సిఆర్‌పిసి సెక్షన్-125 "కొంత భిన్నమైనది" అని తెలిపింది. ఈ అంశంపై పంజాబ్ మరియు హర్యాణ హైకోర్టు ఒకే విధమైన రెండు తీర్పులు వెలువరించాయని గుర్తు చేస్తూ ఒక దానిలో "తల్లి" అనే పదానికి విస్తృతార్థాన్ని కల్పించి కొన్ని ప్రయోజనాలు మంజూరు చేయడం జరిగిందని పిటీషనరు తరుపు న్యాయవాదికి ధర్మాసనం సూచించింది. న్యాయవాదులకు మరింత అధ్యయనం చేసి వాదించడానికి సమయం ఇస్తూ బెంచ్ కేసును వాయిదా వేసింది. క్లుప్తంగా చెప్పాలంటే మరణించిన వ్యక్తికి 6 సంవత్సరములు వయసు ఉన్నపుడు అతనికి జన్మనిచ్చిన తల్లి మరణించింది. అతని తండ్రి అప్పీలుదారుని అనగా సవతి తల్లిని వివాహం చేసుకున్నారు. అప్పటి నుండి ఆమె అతడి బాగోగులను చూసుకుంది. 2008 నాటికి ఇతను ఎయిర్ ఫోర్స్ క్యాంప్‌లో ఎయిర్‌మెన్ స్థాయికి ఎదిగాడు. తే.30-4-2008న అతను దివంగతుడయ్యాడు, మరణానికి కారణం అల్యూమినియం ఫాస్ఫైడ్ పాయిజనింగ్ అని అంతర్గత విచారణలో తేల్చబడి ఆత్మహత్యగా నిర్ధారించబడింది. 2010 లో ఎయిర్‌ఫోర్స్ రికార్డ్ ఆఫీస్ ప్రత్యేక కుటుంబ పెన్షన్ కోసం అప్పీలుదారు యొక్క దావాను తిరస్కరించింది. ఆదాయ ప్రమాణాల కారణంగా ఆమెకు సాధారణ కుటుంబ పెన్షన్ మంజూరు కాలేదు. దీనిని సవాల్ చేస్తూ అప్పీలుదారు కొచ్చీలోని సాయుధ దళాల ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. అయితే ప్రత్యేక కుటుంబ పెన్షన్ మంజూరు కోసం సవతి తల్లి తల్లి కాదంటూ ఆమె వాదనను ట్రిబ్యునల్ తిరస్కరించింది. సాధారణ కుటుంబ పెన్షన్ కోసం ఆమె వేసిన దావా కూడా తిరస్కరించబడింది. ఆదాయ పరిమితి కూడా ఎక్కువగా ఉందని పేర్కొనింది. చివరికి అప్పీలుదారు సుప్రీం కోర్టును ఆశ్రయించగా సవతి తల్లి కూడా కుటుంబ పెన్షన్‌కు అర్హురాలే అంటూ తీర్పునిచ్చింది. (జయశ్రీ వై.జోగి ఎదిరి యూనియన్ ఆఫ్ ఇండియా అండ్ అదర్స్, డైరీ నెం.53874/2023)

## జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులును కలిసిన టిడిపి నాయకులు

సిద్దవటం జూన్ 2 ప్రభాతవార్త :



రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు మరియు కడప జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సబితమ్మను సోమవారం పెనుగొండ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల జరిగిన మహానాడు కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా తీసుకొని కార్యక్రమం విజయవంతం అవ్వడానికి కృషి చేసిన మంత్రివర్యులను సిద్ధవటం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవహర్ భాష, ఎక్స్ జెడ్పిటిసి చలమయ్య యాదవ్ సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు తదితరులు శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి అభినందనలు తెలియజేయడమైనది.

## వెన్నుపోటు దినం నిరసనకు మహిళలూ తరలి రండి




ప్రొద్దుటూరు జూన్ 2 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి జూన్ 4 న ఏడాది ముగుస్తుందని ఈ ఏడాది కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి మరోసారి ప్రజలను మోసం చేసిన చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూన్ 4న వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి మోసపోయిన మహిళలంతా తరలిరావాలని మహిళా పట్టణ అధ్యక్షురాలు చింతల దానమ్మ పిలుపునిచ్చారు సోమవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ జూన్ 4 2024 లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, సూపర్ సిక్స్ పేరుతో పథకాలను అమలు చేస్తామని, అభివృద్ధి చేస్తామని తెలిపి గద్దెనెక్కి సంవత్సరం రోజులు కావస్తున్నా ఏ ఒక్క సంక్షేమ పథకం అమలు చేయడం లేదని విమర్శించారు. దీంతో ప్రతిపక్ష నాయకులుగా తాము తమ అధినేత పిలుపు మేరకు జూన్ 4 వ తేదీన వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం వలన మోసపోయిన పేద ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మహిళా మణులకు మోసం జరుగుతుందని కావున మహిళలంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో కలిసి నిరసన కార్యక్రమంలో పోటెత్తాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శివాలయం సర్కిల్ నుండి శ్రీరాములపేట మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించనున్నామని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజలు అశేషంగా పాల్గొనిప్రజలు పాల్గొని కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు బుద్ధి చెప్పి రానున్న 4 సంవత్సరాలలో ఐనా సంక్షేమ పథకాలు అమలయ్యేలా కృషి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మిదేవి, వైసిపి నాయకురాళ్ళు పార్వతీ, గజ్జల కళావతి, కొండా ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విభజన చట్టం ప్రకారం కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వాల్సింది కొండంత, ఇచ్చింది గోరంత

వేంపల్లి: జూన్ 2 (ప్రభాత వార్త):



రాష్ట్ర విభజన జరిగి సరిగ్గా 11 సంవత్సరాలయింది. రాష్ట్ర విభజన సందర్భంగా నాటి కేంద్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం నవ్యాంధ్ర ప్రదేశ్ కు 3 వరాలు ఇచ్చింది. అవి 1.ప్రత్యేక హోదా. 2.ప్రత్యేక ప్యాకేజీ. 3. విభజన చట్టం లో వివిధ సెక్షన్ల క్రింద , షెడ్యూల్ల క్రింద 5 లక్షల కోట్ల రూపాయల మేరకు కేంద్రం రాష్ట్రానికి ఆర్థిక సాయం చేయడం. ఈ 3 వరాలు అమలై వుంటే ఈ పాటికి సీమాంధ్ర స్వర్ణాంధ్ర అయి వుండేది. రాష్ట్ర విభజన అనంతరం కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి వుంటే ఈపాటికి అన్ని వరాలు అమలై వుండేవి. దురదృష్ట వశాత్తూ రాష్ట్ర విభజన అనంతరం కేంద్రం లో బిజెపి,రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలైన తెలుగు దేశం,వైకాపా అధికారంలోకి రావడం తో అమలుకు నోచుకోలేదు. ప్రత్యేక హోదా రాష్ట్రానికి సంజీవిని.హక్కు.భిక్ష కాదు. మోడీ ప్రభుత్వ మోసగారి తనం వల్ల అమలు కాలేదు. విభజన చట్టం లో సెక్షన్ 46 క్రింద రాయల సీమకు, ఉత్తరాంధ్ర కు బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజీని కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాలి. కానీ ఇవ్వ లేదు. 3 వ వరం క్రింద దాదాపు రు 5 లక్షల కోట్ల రూపాయల సాయం కేంద్రం రాష్ట్రానికి అందించాలి. అందులో 1.సెయిల్ ఆధ్వర్యం లో కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం నిర్మించాలి. కానీ నిర్మించ లేదు. 2.దుగ రాజ పట్నం వద్ద మేజర్ ఓడ రేవు నిర్మించాలి. కానీ నిర్మించ లేదు. 3.పోలవరం జాతీయ ప్రాజక్టును త్వరితగతిన పూర్తి చేయాలి. కానీ నత్త నడకన సాగుతోంది. 4.రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ రూపం లో నిధులు ఇవ్వాలి. కేవలం రు 2500 కోట్లు ఇచ్చి మిగతాది అప్పు తెచ్చుకోమని చెప్పింది. 5.విభజన జరిగిన సంవత్సరం లోపు చట్టం లోని తొమ్మిదవ,పదవ షెడ్యూల్ల క్రింద ఉన్న సంస్థలను విభజించి రాష్ట్రం లో ఏర్పాటు చేయాలి. కానీ చేయలేదు. 6.అసెంబ్లీ నియోజక వర్గాలను 175 నుంచి 225 కు పెంచాలి. కానీ పెంచ లేదు. 7.విశాఖ,విజయవాడ మెట్రో రైల్లు ఏర్పాటు చేయాలి. కానీ ఎర్పాటు చేయలేదు. 8.విశాఖ, విజయవాడ, తిరుపతి విమానాశ్రయాలను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా చేయాలి. కానీ చేయలేదు. 9.కాకినాడ పెట్రో కెమికల్ కాంప్లెక్స్ రాలేదు. 10.విశాఖ చెన్నై పారిశ్రామిక కారిడార్ పూర్తి కాలేదు. 11.ఐఐటి, ట్రిబుల్ ఐటీ, ఎన్ఐటి, ఏఐ ఐఎంఎస్,, ఐఐఎం, గిరిజన, సెంట్రల్, వ్యవసాయ,పెట్రోలియం విశ్వ విద్యాలయాలు పూర్తి కాలేదు. 13. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాలయం రాష్ట్రం లో ఏర్పాటు కాలేదు. విభజన చట్టం ప్రకారం కేంద్రం ఆంధ్ర ప్రదేశ్ కు ఇవ్వాల్సింది కొండంత. కానీ ఇచ్చింది మాత్రం గోరంత. ప్రస్తుతం టిడిపిపై ఆధారపడి కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం మనుగడ సాగిస్తూ వుంది. కనీసం ఇప్పుడైనా చట్ట ప్రకారం కేంద్రం నుండి రాష్ట్రానికి రావలసిన వాటిని సాధించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది.

## వెన్నుపోటు దినం పోస్టర్లు విడుదల



వేంపల్లె జూన్ 2 (ప్రభాత వార్త):

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 4న ప్రజల కోసం చేపట్టిన వెన్నుపోటు దినం పోస్టర్లను సోమవారం స్థానిక వైఎస్ఆర్సీపి కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సీపి వేంపల్లె మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఇప్పటికీ సూపర్ సిక్స్ పథకాలు అమలుకు నోచుకోలేదన్నారు. మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి, టిడిపి కూటమి ఏడాది పాలనలో వెన్నుపోటు పొడిచారన్నారు. ఈ వంచనను ప్రశ్నిస్తూ వైఎస్సార్సీపీ తలపెట్టిన వెన్నుపోటు దినం నిరసనతో కూటమి ప్రభుత్వం కళ్లు తెరిపిస్తామన్నారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచే ఇచ్చిన హామీల అమలుకు శ్రీకారం చుడుతూ..ఏడాది పాలనలోనే తొంభై తొమ్మిది శాతం అమలు చేసిన ఘనత మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ది అన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి జూన్ 4వ తేదికి ఏడాది అవుతోందని, ఒక్క ఎన్నికల హామీని కూడా అమలు చేయకుండా ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. అందుకు నిరసనగా తమ పార్టీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కటిక చంద్రశేఖర్, మండల ఉపాధ్యక్షుడు మునీర్ బాషా, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన పవిత్రోత్సవాలు



వేంపల్లె: జూన్ 2: (ప్రభాత వార్త):

ఆలయ సంప్రోక్షణ సహిత కుంభాభిషేకం, శ్రీవెంకటేశ్వర స్వామి పవిత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమైనట్లు ఇడ విశ్వనాథరెడ్డి వెల్లడించారు. సోమవారం స్థానిక శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానంలో అర్చకులు అచ్యుత నారాయణ నేతృత్వంలో ఒంటిమిట్టకు చెందిన అర్చకులు వేద మంత్రోచ్చరణతో భగవత విజ్ఞాపనం, విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, మృత్సంగ్రహణం, అంకురార్పణ, సోకుంభ ఆవాహనం, అంకురార్పణ, సుదర్శన, నారసింహ, పవిత్ర సమర్పణ, శాత్తుమురై, లక్ష్మి హయగ్రీవ హోమాలు, విష్ణు సహస్రనామ పారాయణం, వేద పారాయణం, మహా మంగళహారతి తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే ఈ హోమాల్లో సర్పంచ్ ఆర్. శ్రీనివాసులు పాల్గొన్నారన్నారు. ఈ ఉత్సవాలకు సర్పంచ్ తో పాటు వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా రాచినేని వేణుగోపాల్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేడు మంగళవారం సాయంత్రం వేంపల్లె పట్టణ పురవీధుల్లో మంగళ వాయిద్యాలతో అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించనున్నారు.

## ఈ నెల 4 న వెన్నుపోటు

వీరపునాయునిపల్లి; జూన్ 2; ప్రభతవార్త;

వీరపునాయునిపల్లిలోని ysrcp కార్యాలయంలో అమలాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నరేన్ రామాంజనేయ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన వెన్నుపోటు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు నాయకులకు సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంగా ఇచ్చినటువంటి ఏ ఒక్క హామీని ప్రజలకు ఇవ్వలేదని అన్నారు అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రజలకు వెన్నుపోటు పొడిచారని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈనెల 4వ తేదీన కమలాపురంలో నిర్వహించే వెన్నుపోటు ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఘునాథరెడ్డి వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



వెన్నుపోటు పోస్టర్ ను విడుదల చేస్తున్న దృశ్యం.

## ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులన్నీ
# సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల పదోన్నతుల ద్వారానే భర్తీ చేయాలి



రాయచోటి జూన్ 02 ప్రభాతవార్త

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల పోస్టులను కేటాయించడం జరిగినది. ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టు అనునది కేవలం పదోన్నతి ద్వారా మాత్రమే భర్తీ చేయాలి అనే నిబంధన ఉన్నప్పటికీ, సదరు పోస్టులను డైరెక్ట్ రిక్రూట్మెంట్ కు అనగా దీనీది కి కూడా కేటాయిస్తున్నారు అనే సమాచారం రావడం చాలా ఆక్షేపణీయమని నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. నేడు అన్నమయ్య జిల్లా బాలికోన్నత పాఠశాల రాయచోటిలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మోడల్ ప్రాథమిక పాఠశాలలకు కేటాయించిన ప్రధానోపాధ్యాయుల పోస్టును నూరు శాతం సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల పదోన్నతుల ద్వారానే భర్తీ చేయాలని, అలాకాకుండా పాఠశాల సహాయకుల స్థాయిని తగ్గిస్తూ వారిని తాత్కాలిక ప్రాతిపదికన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నియమించడం అటు విద్యావ్యవస్థకు ఇటు ప్రభుత్వానికి కూడా చెడ్డ పేరు తీసుకుని వచ్చే చర్యని, ఈ చర్యను వ్యతిరేకిస్తున్నామని కావున ప్రభుత్వం మొండివైఖరి విడనాడి ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు ఉద్యమ బాట పట్టే లోగా దీనిని సరిదిద్దుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. పాఠశాల సహాయకుల సేవలను కేవలం ఉన్నత పాఠశాలలోనే వినియోగించుకుని, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులను డైరెక్టర్ రిక్రూట్మెంట్ ద్వారా కాకుండా పదోన్నతుల ద్వారానే పూర్తి చేయాలని ఆయన కోరారు. మిగిలిన పాఠశాల సహాయకులను తాత్కాలికంగా నియమించినప్పటికీ భవిష్యత్ లో వీరి స్థానంలో సెకండరీ గ్రేడ్ టీచర్స్ కె ప్రమోషన్స్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎన్టి ఏ ముఖ్య నాయకులు నల్లమల.రామాంజులు, పక్కీరా, కులశేఖర్ రెడ్డి, సుబ్రమణ్యం, శి.జు. రమణ,రాజేంద్ర నాయుడు, ఆరిపుల్లా, వెంకట్రామ రాజు, శ్రీనివాసులు, నాగేశ్వర రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలి



రామాపురం, జూన్ 02 ప్రభాతవార్త

అర్హులైన పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని, సూపర్ సిక్స్ హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, సోమవారం .భారతకమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో రామాపురం తాసిల్దార్ కార్యాలయం.వద్ద ధర్నా నిర్వహించారు అనంతరం తాసిల్దార్‌కి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టో లో గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, నగర ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి పట్టాలు ఇస్తూ ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షలు ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఇసుక, ఇనుము, సిమెంటు ధరలు పెరగడం వలన ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల ఇవ్వాలని కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. గ్రామ సచివాలయాల వద్ద, ఎమ్మార్వో, కార్యాలయం వద్ద దశలవారీగా ఉద్యమం నడపడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం క్యాబినెట్లో ఇంటి స్థలాల పంపిణీ చేయడానికి అంగీకారం తెలిపింది అన్నారు. ఇంతవరకు ఇచ్చిన దరఖాస్తులను విచారణ చేయలేదన్నారు. తక్షణమే ఇంటి స్థలాలకు దరఖాస్తులు చేసుకున్న వారికి సర్వే చేయాలని అర్హుల జాబితాను ప్రకటించాలన్నారు. తల్లికి వందనం, ప్రతి మహిళకు నెలకు 1,500 ప్రతి మహిళకు ఉచిత బస్సు సర్వీస్ ఇంతవరకు అమలు కాలేదన్నారు. రైతు సుఖీభవ పథకం కింద రూ. 20 వేలు ఇస్తామన్నారు కానీ ఏ ఒక్కటి అమలు కాలేదు అన్నారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సుమిత్ర సిపిఐ నాయకులు మహిళలు పాల్గొన్నారు

## వెన్నుపోటు దినోత్సవాన్ని విజయవంతం చేయండి



సుండుపల్లె, జూన్ 2, ప్రభాతవార్త:

మండల పరిధిలోని రాజశేఖర్రెడ్డి విగ్రహం వద్ద మండల వైసీపీ నాయకులు మరియు కార్యకర్తలు అందరూ కలిసి జూన్ 4వ తేదీ బుధవారం రాజంపేటలో జరగబోయే వెన్నుపోటు దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మండల వైసిపి కన్వీనర్ రామస్వామి రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి బస్టాండ్ ఆవరణలోని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం వెన్నుపోటు దినోత్సవం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ.. చంద్రబాబుకు అబద్దాలతో ప్రజలను మోసం చేయడం, వెన్నుపోటు పొడవడం కొత్త ఏమీ కాదని, నాడు ఎన్టీఆర్ కు నేడు ప్రజలకు వెన్నుపోటు పొడిచారన్నారు. ప్రజలకు అండగా జూన్ 4వ తేదీన జరిగే వెన్నుపోటు దినోత్సవంలో వైఎస్ఆర్సిపి ప్రజల పక్షాన పోరాడుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు ఆరం రెడ్డి, వైఎస్ఆర్సిపి బూత్ కమిటీల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెహమాన్ ఖాన్ , జడ్పిటిసి ఇస్మాయిల్, జిల్లా గిరిజన విభాగం అధ్యక్షుడు చంద్ర నాయక్, సర్పంచ్ రామా జయచంద్ర, ఎంపీటీసీలు నసీమా భాను, ఆదం ఖాన్, బేరిపల్లి రఫిక్, లగిశెట్టి శంకర, చింటూ రెడ్డి, బెల్లం సంజీవరెడ్డి, రాజశేఖర్ నాయక్,షేక్ సామి, జలీల్ పిట్టు,నాగరాజా ,రషీద్ ,జానీ బాషా, రామాంజులు తో పాటు వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుండి ఇంటర్మీడియట్ క్లాసులు ప్రారంభం

తొండూరు జూన్ 2 (ప్రభాతవార్త):

మండలంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం నుండి క్లాసులు ప్రారంభమైనవి. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించబడునని కళాశాల ప్రిన్సిపల్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. కావున మొదటి సంవత్సరంలో చేరుటకు అడ్మిషన్లు మే నెల నుండి జరుగుచున్నవి ఇంకా విద్యార్థులు చేరదలిచినవారు ఉంటే వారికి ప్రభుత్వం ఫ్రీగా టెక్స్ బుక్కులు అలాగే నోట్ బుక్‌లు సరఫరా చేస్తుందని విద్యార్థులు మా కళాశాలలో సంప్రదించవలసిందిగా కోరడమైనది. రెండవ సంవత్సరము చదువుతున్న విద్యార్థులకు కళాశాలలో హాజరయ్యి తమ యొక్క పుస్తకాలు మరియు మధ్యాహ్న భోజనము విద్యార్థులందరికీ ఇవ్వబడుతుందని తెలియజేస్తూ కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సిఇసి, హెచ్ఈసి, గ్రూపులకు విద్యార్థులు చేరుటకు అవకాశం కలదు.

## టీబీ ముక్తా అభియాన్ క్షయవ్యాధిపై అవగాహన

సుండుపల్లి, జూన్ 2, ప్రభాతవార్త:

మండల పరిధిలోని రాయవరం పీహెచ్ సి నందు 100 రోజుల లో టీబీ వ్యాధి గ్రస్తులను గుర్తించుటలో భాగంగా క్షయ వ్యాధి పై అవగాహనా కల్పించటం మరియు ప్రతీజ్ఞ చేయించటం జరిగినది. రెండు వారల పై దగ్గు సాయం కాలం జ్వరం రావడం, బరువు తగ్గడం ఆకలి మందగించడం, ఛాతి లో నొప్పి రావడం దగ్గినపుడు గళ్ళ తో పాటు రక్తం పడడం టీబీ వ్యాధి గళ్ళ పరీక్ష చేయడం వలన నిర్ధారించవచ్చు. ఎక్కువగా 60 పై పడిన వాళ్లకు పోశాఖహార లోపం ఉండే వాళ్ళు షుగర్ వ్యాధి గ్రస్తులు పొగ తాగే వాళ్లకు, మందు తాగే వాళ్లకు, పాత టీబీ రోగులు కు ఇంటి లో టీబీ ఉన్నట్లు అయితే మిగతా వాళ్లకు వచ్చే అవకాశం ఉంది. హెచ్ఐవి రోగులకు వచ్చే అవకాశం ఉంది. కావున టీబీ లక్షణాలు ఉంటే పరీక్ష చేసించు కొన్ని మందులు ఉచితంగా పొందవచ్చు అని డాక్టర్ శేఖర్ రెడ్డి గారు చెప్పారు. ఈ ప్రోగ్రాము నందు ఎంపీహెచ్ ఇ ఒ వీర నారాయణ, సూపర్వైజర్ ఎల్లమ్మ, ఫారసిస్ట్ నటేష్ స్టాఫ్ నర్సస్ అనూష, హేమ, ఎల్ టి శ్రీనివాసులు, సి హెచ్ ఓ శాల్మోహన్ పాల్గొన్నారు.



## నవ ధాన్యలు సాగు భూ మాతకు రక్ష..

సుండుపల్లి, జూన్ 2, ప్రభాతవార్త:



మండల పరిధిలోని మడితాడు గ్రామం లోని నాయని వారి పల్లి లో ఖరీఫ్ ప్రణాళిక లో భాగంగా గ్రామం లోని మహిళలు రైతులు తో ర్యాలీ చేసి సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో ప్రకృతి వ్యవసాయ విధానాలు గురించి నవ ధాన్యలు సాగు గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మడితాడు యూనిట్ ఇంచార్జి ఎస్. వెంకటయ్య మాట్లాడుతూ ఇరవై నుండి ముప్పై రకాలు పి యం డి ఎస్ వి ధానం లో వేయడం వలన భూమిలో వాన పాములు అభివృద్ధి చెంది భూమికి కావలిసిన పోషకాలు అందుతయాని అందువల్ల ప్రతి రైతు పి యం డి ఎస్ విధానం లో నవ ధాన్యలు వేసుకొన్నట్ల అయితే కలుపు రాకుండా నివారించవచ్చు నని భూమి కోతకు గురి కాకుండా కాపాడు కోవచ్చునని వివరించారు. అనంతరం మోడల్ మేకర్ రామాంజులు మాట్లాడుతూ పలు పంటలు వేయడం వలన ఒక పంటలో పోయిన మరొక పంటలో ఆదాయం పొందవచ్చునని రైతుకు ఎటువంటి నష్టం రాకుండా ఉంటుందని తెలిపారు. ఇందులో మోడల్ మేకర వీర నాగయ్య, రమేష్, సిడియఫ్ రాజునాయక్, ఎల్టుఐసిఆర్పిలు నాగలక్ష్మి, లక్ష్మి దేవి, రైతులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ

వీరబల్లి, జూన్ 2, ప్రభాతవార్త:



వైసీపీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర మంతా జూన్ 4 వ తేదీ జరగబోయే వెన్నుపోటు దినం కార్యక్రమం పోస్టర్‌ను వీరబల్లి మండల కేంద్రం బస్టాండ్ ఆవరణంలో గల వైఎస్సార్ విగ్రహం వద్ద వీరబల్లి మండలం పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా నాయకులు అందరూ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం అవుతున్నా,ఎన్నికల్లో ఏవైతే సూపర్ సిక్స్ పథకాలు ఇంకా ఎన్నో హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసగించి, హామీలు గాలికి వదిలేసి ప్రజలకు వెన్నుపోటు పొడిచారని,కావున జూన్ 4 వ తేదీన రాజంపేట నందు జరిగే వెన్నుపోటు దినం కార్యక్రమానికి నాయకులు, ప్రజలు, యువత చంద్ర బాబు హామీలను నమ్మి ఓట్లు వేసి మోసపోయిన అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి అంటే అంతా అయిపోయింది అని కాదు నేర్చుకోవాల్సిన ఎంతో ఉందని అర్థం

వీరబల్లి, జూన్ 02, ప్రభాతవార్త:

మండలంలోని క్రికెట్ క్రీడాకారులు ఒక మ్యాచ్ ఓడిపోయినంత మాత్రాన అంతా అయిపోయిందని దిగులుపడడం తగదని ఓటమి నుంచే గెలుపు సోపానాలు వేసుకోవాలని టిడిపి మండల నాయకుడు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఆర్థిక సౌజన్యంతో వీరబల్లి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో సుండుపల్లి లో జరుగుతున్న చప్పిడి మహేష్ నాయుడు క్రికెట్ టోర్నమెంట్ కు వీరబల్లి నుండి ఒక టీం ను పంపించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రమ ప్రతిభను మెరుగుపరుచుకునే క్రమంలో భాగంగా ఇలాంటి టోర్నమెంట్లు సహాయపడతాయన్నారు. అనంతరం టోర్నమెంట్లో రాజంపేట జట్టుతో తలపడిన వీరబల్లి క్రికెట్ క్లబ్ జట్టు ఓటమిపాలైందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమి గెలుపుకు సోపానం లాంటిదని, ఈరోజు ఓడిపోయిన క్రికెట్ టీమే భవిష్యత్తులో గెలిచే ఆస్కారం మెండుగా ఉంటుందని హితవు పలికారు. ముఖ్యంగా యువత ను ప్రోత్సహించేందుకే ఇలాంటి టోర్నమెంట్ పెట్టిన సుండుపల్లి చప్పిడి మహేష్ నాయుడును అభినందించారు. ఓడిన క్రీడాకారులు అందరికీ ఇదొక మంచి అవకాశం అని మిమ్మల్ని మీరు మెరుగుపరుచుకునేందుకు ఒక గొప్ప సంకేతం అని వచ్చే టోర్నమెంట్లో బాగా ఆడి గెలవాలని ప్లేయర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వికసిత కృషి సంకల్ప అభియాన్

చిన్నమండెం జూన్ 2 ప్రభాతవార్త:



మండలంలోని కొత్తపల్లి , సాకిబండ రైతు సేవా కేంద్రాలలో సోమవారం ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ కళాశాల నుండి ముఖుంద లక్ష్మీ మాట్లాడుతూ మామిడిలో అధిక దిగుబడులకు మెళుకువలు, పండు ఈగ యాజమాన్యపద్ధతులు ,ఎక్స్ పోర్ట్ క్వాలిటీ మామిడి పండ్ల సాగు యలా చేయాలో వివరించారు. వరిలో విత్తనాల వాడకం గురించి శాస్త్రవేత్త బసవరాజ్ వివరించారు.అలాగే వేరుశనగ విత్తనాల వాడకం గురించి వివరించారు. అనంతరం వ్యవసాయ అధికారి గీత డ్రోన్ల ఉపయోగం గురించి చెప్పారు. వాటికి ప్రభుత్వం సబ్సిడీ ఈస్తుందని తెలిపారు,ఉద్యాన అధికారి వనిత మాట్లాడుతూ మామిడికి ప్రత్యామ్నాయంగా వేరే పంటలు సాగు చేయాలని అలాగే తైవాన్ జామను సాగు చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు శిల్పకళ,ప్రశాంతి,డిఆర్ సి.వ్యవసాధికారి సుచిత్ర రైతు సేవాకేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

చిన్నమండెం జూన్2 ప్రభాతవార్త:



మండలంకేంద్రంలోని గ్రంథాలయం శాఖ ఆధ్వర్యంలో గ్రంథపాలకుడు ఆంజనేయులు రెడ్డి సమ్మర్ క్యాంప్లో భాగంగా సోమవారం విద్యార్థులకు స్వచ్ఛ ఆంధ్ర మరియు లైబ్రరీ ల గురించి వ్యాసరచన మరియు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. తర్వాత యోగా కథలు చదవడం క్యారం బోర్డు కుర్చీ ఆట మొదలగు ఆటలు గ్రంథాలయం లో నిర్వహించారు .వీటిలో గెలుపొందిన విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ ముగింపు రోజున బహుమతులు ప్రదానం చేయబడుతుందని గ్రంథ పాలకుడు తెలిపారు.

## అవినీతి ఆర్ఐను సస్పెండ్ చేయాలి.



తంబళ్లపల్లె జూన్ 2 ప్రభాతవార్త ః

మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ మండలంలోని ప్రతి పనికి లంచం లేనిదే పని చేయడం లేదని అతనిని సస్పెండ్ చేయాలని రైతు నాయకుడు గంగరాజు సుధాకర్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన తాసిల్దార్ కార్యాలయం ఎదుట మండలంలోని రైతులతో ప్ల కార్డులు ప్రదర్శిస్తూ ఆందోళనకు దిగాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె తాసిల్దార్ కార్యాలయాన్ని ప్రక్షాళన చేయాలని, రైతులు, నిరుపేద కక్షిదారులు, విద్యార్థులు నుండి పాస్బుక్కులు, సర్టిఫికెట్లు మంజూరు ఇలా ఏ సమస్య వచ్చినా లంచం ఇవ్వకపోతే పని చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రికార్డులు అన్ని సక్రమంగా ఉన్నా ఏదో ఒక సాకు చెప్పి లంచం డిమాండ్ చేస్తుంటారని అతనిపై చర్యలు తీసుకోవాలని అతనికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు చేపట్టాలని సుమారు 500 మంది బాధిత రైతుల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ లకు ఫిర్యాదులు పంపినట్లు చెప్పారు. ఈ ఆందోళన కార్యక్రమంలో మండలంలోని రైతులు, వినియోగదారులు పాల్గొన్నారు.

## పంచాలమర్రి అధ్యక్షుడిగా వెంకటేశ్వర రెడ్డి

తంబళ్లపల్లె జూన్ 2 ప్రభాతవార్త ః



మండలం పంచాలమర్రి తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా వెంకటేశ్వర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి తెలిపారు. సోమవారం తంబళ్లపల్లి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆ దేశాల మేరకు నిర్వహించిన పార్టీ ఎన్నికల్లో ఉపాధ్యక్షుడుగా చంద్రమోహన్ రెడ్డి, కార్యదర్శిగా రామచంద్ర కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులు తమ ఎన్నికకు సహకరించిన జయచంద్ర రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, సిద్ధమ్మ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ పంచాయతీలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామచంద్ర, గంగుల్ రెడ్డి, టిడిపి మహిళా నాయకురాలు నాగరత్నమ్మ, మాజీ సర్పంచ్ శంకర, వెంకట్ రెడ్డి, ఆనంద రెడ్డి, నరేంద్ర నాయుడు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం విజయవంతం చేద్దాం

రామసముద్రం జూన్ 2 ప్రభాతవార్త



వైసీపీకేంద్ర కార్యాలయం పిలుపుమేరకు వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు కేశవ రెడ్డి ఆధ్వర్యంలో జూన్ నాలుగు న మదనపల్లి లో జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం ఈ మేరకు స్థానికంగా మండలస్థాయి వైసీపీ నాయకులు కార్యకర్తల సమావేశం నిర్వహించారు.వైసీపీ పార్టీ మండల అధ్యక్షులు కేశవరెడ్డి మాట్లాడుతూ వెన్నుపోటు దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మండలంలోని 18 పంచాయతీల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా నాయకులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వెన్నుపోటు దినోత్సవం విజయవంతం కోసం పంచాయతీల వారిగా చర్చించారు. ఈకార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని కేశవ రెడ్డి, జడ్పీటీసీ సి హెచ్ రామచంద్రారెడ్డి, ఎంపిపి కుసుమ కుమారి,వైస్ ఎంపిపి రమణారెడ్డి,వైసీపీ స్టేట్ బిసి ఉపాధ్యక్షులు గెవన్న, దొడ్డి పల్లె ఆనంద్ మండల వైసీపీ నాయకులు కోరారు.

## వెన్నుపోటు దినం విజయవంతం చేయండి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న హరి తదితరులు

పీలేరు జూన్ 2 ప్రభాతవార్త :

నియోజకవర్గంలోని కలికిరి పట్టణంలో వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలు విడు దలచేసిన మండల కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఈరోజు కలికిరి నందు వెన్నుపోటు దినం పోస్టరను ఆవిష్కరించడం జరిగింది. 4వ తేదీన జరుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నల్లారి తిమ్మారెడ్డి, జిల్లా ఎస్సిసెల్ కార్యదర్శి వి హరి, నాయకులు మధు రెడ్డి, బాబు రెడ్డి, భాస్కర్ రెడ్డి, మహేంద్ర రెడ్డి, ఆర్టిఐ మద్దిరాళ్ల మల్లికార్జున, వెంకట పతి, రామ మేస్త్రి, బాను ప్రకాష్, సహదేవ పాల్గొన్నారు.

## ఫైర్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ



ముద్దనూరు, జూన్ 02, ప్రభాతవార్త:

మండలంలోని చెన్నారెడ్డి పల్లెలో రూ 2 కోట్ల 30లక్షలతో నిర్మిస్తున్న ఫైర్ స్టేషన్కు సోమవారం నాడు జమ్మలమడుగు టీడీపీ ఇన్చార్జ్ భూపేశ్ రెడ్డి భూమి పూజ చేశారు. భూపేష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని అదేవిధంగా జమ్మలమడుగు నియోజకవర్గాన్ని తెలుగుదేశం పార్టీ అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ముందుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారులు, తెలుగు దేశం పార్టీ నాయకులు రంగారెడ్డి మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లె అభివృద్ధికి సహకారం అందించండి

తంబళ్లపల్లె జూన్ 2 ప్రభాతవార్త ః



యోజకవర్గం దశాబ్దాలుగా అన్ని రంగాలలో వెనుకబడిందని అభివృద్ధికి తమ వంతు సహకారం అందివ్వాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్‌ను తంబళ్లపల్లి జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్ కోరారు. సోమవారం అమరావతిలో సాయినాథ్ మండల నాయకులు ఎద్దుల నరసింహులు, నాయకులు తో కలిసి మంత్రి నాదెండ్లకు తంబళ్లపల్లె లో రైతులకు హంద్రీనీవా సాగునీరు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, పారిశ్రామిక వాడలు, టమోటా, కూరగాయల రైతుల కష్టాలు, ములకలచెరువు టమోటా మార్కెట్అభివృద్ధి, బి కొత్తకోట ఆర్టీసీ బస్టాండ్, నిరుద్యోగ యువత కు ఉద్యోగ అవకాశాలు, ఇంకా పలు సమస్యలపై మంత్రి నాదెండ్ల మనోహర్‌కు సాయినాథ్ వివరించగా ఆయన సానుకూలంగా స్పందించి ప్రతి సమస్యను కూటమి ప్రభుత్వం తప్పక పరిష్కరిస్తుందని నియోజకవర్గంలో జనసేన పార్టీ పటిష్టతకు కృషిచేసి సమస్యల పరిష్కారానికి కూటమి నాయకులతో కలిసి పనిచేయాలని సూచించారు. ఆయన వెంట ఎద్దుల నరసింహులు, రామాంజనేయులు, నియోజకవర్గంలోని జనసేన మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్
## సహాయ కార్యదర్శిగా బేపారి జాకీర్ అహమ్మద్

ప్రొద్దుటూరు జూన్ 2 ప్రభాతవార్త




కడప జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ కు జిల్లా సహాయ కార్యదర్శిగా ప్రొద్దుటూరు కు చెందిన బేపారి జాకీర్ అహమ్మద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం జరిగిన కడప జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ సర్వసభ్య సమావేశంలో 2025 2028 గాను నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షునిగా హరి కిషోర్ రెడ్డి కార్యదర్శిగా మునగా సురేష్ ఉపాధ్యక్షులుగా సాధు గోపాలకృష్ణ సహాయ కార్యదర్శిగా బేపారి జాకీర్ అహ్మద్ ను ఇతర ఎగ్జిక్యూటివ్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జాకీర్ అహ్మద్ మాట్లాడుతూ వరుసగా నాలుగో సారి తనను సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు కడప జిల్లా కెమెరా అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షులు హరి కిషోర్ రెడ్డికి ఉపాధ్యక్షులు సాధు గోపాలకృష్ణకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మలేరియా మా సోత్సవాలు ప్రారంభం

పుల్లంపేట; జూన్ 2( ప్రభాతవార్త)



పుల్లంపేట మండలం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో మలేరియా మాస ఉత్సవాలను సోమవారం వైద్యాధికారి మనోజ్ చంద్ర ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ర్యాలీ నీ ఉద్దేశించి మాట్లాడుతూ ప్లాస్మోడియం జాతికి చెందిన ఆడ అనాఫిలిస్ దోమ కుట్టడం వలన మలేరియా జ్వరం వస్తుందన్నారు. చలి, వణుకు, ఒళ్ళు నొప్పులతో కూడిన విపరీతమైన జ్వరం రోజు మార్చి రోజు రావటం ఆ వ్యాధి లక్షణాలని ఆయన తెలిపారు. వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, ఆసుపత్రికి వెళ్లి ఆర్ డి టి ద్వారా గాని, రక్త పరీక్షలు ద్వారా గాని మలేరియా వ్యాధి నిర్ధారించుకోవచ్చు అని అన్నారు. డాక్టర్ సలహా మేరకు 14 రోజులపాటు మందులు వాడితే ఈ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని ఆయన వివరించారు. రైల్వేకోడూరు మలేరియా సబ్ యూనిట్ అధికారిని మాట్లాడుతూ మండలంలో ఉన్న నాలుగు వసతి గృహాలలో మోడల్ స్కూల్, కస్తూరిబా స్కూల్,బాలికల వసతి గృహం, బాలుర వసతి గృహాలలో ఐదు శాతం ఏసీఎం క్రిమి రసాయన ద్రావణాన్ని పిచికారి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలలో ఏఎన్ఎం లు లక్ష్మీనారాయణమ్మ, శివరాములమ్మ, రామాదేవి, కెవి సుబ్బారెడ్డి,శరత్చంద్ర రాజు ఆశాలు, వసతి గృహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినోత్సవాన్ని విజయవంతం చేయండి

మదనపల్లె, జూన్ 2 ప్రభాతవార్త :



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ నెల 4న బుధవారం చేపట్టనున్న వెన్నుపోటు దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ చాంబర్‌లో వెన్నుపోటు దినోత్సంకు సంబంధించి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయినా ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఒకటి కూడా నెరవేర్చలేదన్నారు. అబద్ధాల హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబుకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. వెన్నుపోటు దినోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఖనిజ సంపద మాజీ చైర్‌పర్సన్ షమీఅస్లాం, వైకాపా రాష్ట్ర మైనార్టీ సెక్రటరీ ఎస్.ఎ.కరీముల్లా, కౌన్సిలర్లు మేస్త్రీ శ్రీనివాసులు, ఖాజా, శివయ్య, ఎస్.వి.రమణ, వైసిపి నాయకులు పర్జానా రఫి, సుధాకర్, లారా, ఇర్ఫాన్‌ఖాన్, రహీం తదితరులు పాల్గొన్నారు.

## టమోటా మార్కెట్‌యార్డును తరలించాలి

మదనపల్లె, జూన్ 2 ప్రభాతవార్త :



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మదనపల్లె పట్టణం స్థానిక నీరుగట్టువారిపల్లె వద్ద ఉన్న టమోటా మార్కెట్‌యార్డును ప్రస్తుతం ఉన్న ప్రాంతం నుంచి వేరే స్థలానికి తరలించాలని కోరుతూ సోమవారం సబ్‌కలెక్టర్ ఏకకు సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మార్కెట్‌యార్డుకు మదనపల్లె మండలంతో పాటు కురబలకోట, నిమ్మనపల్లె, రామసముద్రం, బి.కొత్తకోట, ములకలచెరువు, పిటిఎం. బి.కొత్తకోట, పెద్దమండ్యం మండలాల నుంచి కాక కర్నాటక రాష్ట్రంలోని రైతులు టమోటాలను మార్కెట్‌కు తరలిస్తుంటారు. ఇక్కడ కొనుగోలు చేసిన టమోటాలను వ్యాపారులు ఇతర ప్రాంతాల్లో విక్రయిస్తున్నారన్నారు. ముఖ్యంగా సీజన్‌లో మామిడికాయలను తరలిస్తున్నారని, ప్రతిరోజు వందలాది వాహనాల్లో కాయలను మార్కెట్‌కు తీసుకురావడం వల్ల ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారుతోందని పేర్కొన్నారు. కదిరిరోడ్డులోని అన్నమయ్య సర్కిల్ నుంచి రింగురోడ్డు మీదుగా మార్కెట్‌యార్డు వరకు వందల సంఖ్యలో వాహనాలు రావడం వల్ల పట్టణంలోకి వచ్చే ప్రయాణీకుల వాహనాలు, విద్యారన్థులు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. మార్కెట్‌యార్డును ఊరు బయటకు తరలించి పట్టణంలోని ట్రాఫిక్ సమస్య పరిష్కారం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జి.క్రిష్ణమూర్తి పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన నిర్వాహకులకు శిక్షణ

కురబలకోట, జూన్ 2 ప్రభాతవార్త :

కురబలకోట మండలంలో డొక్కా సీతమ్మ బడి భోజనం కార్యక్రమంలో భాగంగా సోమవారం మధ్యాహ్న భోజన నిర్వాహకులు, సహాయకులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి గంగయ్య, విద్యాశాఖాధికారి-2 శ్రీనివాసులు, స్కూల్ ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు శివయ్యలు మట్లాడుతూ పాఠశాలలోన్ల వంట నిర్వాహకులు, సహాయకులు అందరూ అంకితభావంతో రుచికరంగా నాణ్యతగా మధ్యాహ్న భోజనం పిల్లలకు అందించి ఆరోగ్య అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించారు. నియమ నిబంధనల ప్రకారం మధ్యాహ్న భోజన తయారీలో కూరగాయలను మంచి సామాగ్రిని ఉపయోగించ పరిశుభ్రతను పాటించి శుభ్రంగా వండి పెట్టాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోని జాగ్రత్తలను పాటిస్తూ పాఠశాలల్లో మెనూ ప్రకారమే మధ్యహ్న భోజనాన్ని నాణ్యత పాటించాలని ఎంఈఓ-2 శ్రీనివాసులు తెలిపారు. ప్రభుత్వం సరఫరాచేసే బియ్యం, కోడిగుడ్లు, చిక్కిలు, రాగిపిండి, బెల్లం మొదలైన పదార్థాలను పరిశీలించి మంచి స్థితిలో ఉన్న వాటినే ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ,ఎంఈఓలతో పాటు మాస్టర్ ట్రైనర్ అనూరాధ, గౌనువారిపల్లె హెచ్ఎం శ్రీనివాసులు, నరసింహులు, మల్లికార్జున, గణేష్, నాగమణి, మధ్యాహ్న భోజన వంట నిర్వాహకులు, సహకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

# వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి ప్రమాణస్వీకారం




పీలేరు ఏఎంసి చైర్మన్ తో పాటు డైరెక్టర్ల చేత ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఏడియం

**పీలేరు జూన్ 2 ప్రభాతవార్త :**

పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి(చైర్మన్) గా ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది. సోమవారం స్థానిక వ్యవసాయం మార్కెట్ కమిటీ ఆవరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా ఏడిఎం టి. త్యాగరాజ్ మొదట మార్కెట్ కమిటీ చైర్మన్ గా పురం రామమూర్తి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మిగిలిన పాలకమండలి సభ్యులైన పి. సురేంద్ర రెడ్డి, ఎన్. సుబ్బయ్య, ఎం. కృష్ణమూర్తి, పి. రహంతుల్లా, ఎస్. శివమ్మ, ఓ. రమాదేవి, ఎం. సాధన, ఎన్. అమర్నాథ్ రెడ్డి, కె. రవి, జి. కిషోర్ నాయుడు, ఎం. రజనిశ్రీ, ఏ. వనిత, టి. లక్ష్మీకాంతమ్మ, జి. అనురాధ, బి. నారాయణమూర్తి చేత కూడా సామూహిక ప్రమాణం చేయించారు. ప్యానెల్ లో పీలేరు వ్యవసాయ శాఖ ఏడిఏ వైవి రమణరావు, గోరంట్లపల్లి సర్పంచ్ కృష్ణయ్య కూడా ఉన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి టి. కుమార్, కార్యాలయ సిబ్బందితో పాటు టిడిపి నాయకులు మల్లారపు రవి ప్రకాష్ నాయుడు, కోటపల్లి బాబు రెడ్డి, మాజీ జెడ్పిటిసి డాక్టర్ మల్లెల రెడ్డి బాష, మండల పార్టీ కన్వీనర్ వారణాసి శ్రీకాంత్ రెడ్డి, మాజీ కన్వీనర్ అమర్నాథ్ రెడ్డి, కోటపల్లి శ్రీనాథ్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు రెడ్డప్ప రెడ్డి, బీసీ నాయకులు పోలిశెట్టి సురేంద్ర, పసుపులేటి లక్ష్మీకర, టిడిపి, జనసేన, బిజెపి ఇతర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# టి.బి. ముక్త్ భారత్ అభియాన్‌ను విజయంతం చేద్దాం

**మదనపల్లి క్రైమ్ జూన్ 2 ప్రభాతవార్త.**



టి. బి. ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమమును విజయవంతం చేద్దామని మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి రాఘవేంద్ర, డిప్యూటీ డి. ఎమ్. హెచ్. ఓ డాక్టర్ రమేష్ బాబు లు తెలిపారు. టి. బి. ముక్త్ భారత్ అభియాన్ 100రోజుల కార్యక్రమంను సోమవారం వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణాలలో, గ్రామాలలో టిబి కేసులను వేగంగా గుర్తించడం, మరణాలను తగ్గించడం, కొత్త కేసులను గుర్తిండం వంటి అంశాలే ప్రధాన లక్ష్యము గా ప్రారంబించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా గా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి పొగత్రాగు వారిని, మద్యం సేవించు వారిని, గతం లో టి. బి. జబ్బు వచ్చి భాగైన వారిని, హెచ్. ఐ. వి. పాజిటివ్ వారిని, బి. ఎమ్. ఐ 18 కంటే తక్కువ ఉన్న వారిని, గర్భవతులను, షుగర్ ఉన్న వారిని గుర్తించి వారిలో రెండువారాల మించి దగ్గు ఉన్న, శ్వాస తీసుకోవడం కష్టంగా ఉన్న, రాత్రి జ్వరం, రాత్రి పూట చెమటలు, ఆకలి మందగించడం, ఛాతీ నొప్పి, మెడలో వాపు, గళ్లలో రక్తం పడడం వంటి లక్షణాలలో ఏ ఒక్క లక్షణం ఉన్నా వారికి గళ్ళ పరీక్షలు నిర్వహించి, వారికి పాజిటివ్ వచ్చిన యెడల ఆరు నెలల చికిత్స ఉచితంగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. చికిత్స సమయం లో రోగి ఖాతా లో రు 1000/ జమ చేయడం జరుగుతుంది అన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకోవడం కోసం ఈ పైకం వారికి ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఒకవేళ గళ్ళ లో టిబి నిర్ధారణ కాకపోతే ఉచితంగా ఎక్స్ రే తీపించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముందస్తుగా గ్రామ మరియు పట్టణలలో కల సచివాలయం వారిగా ముందస్తు మైక్రో యాక్షన్ ప్లాన్ తీసుకొని, పట్టణాల లో మరియు పంచాయతీలలో టిబి ఛాంపియన్‌ల సహకారం తో టిబి వ్యాధి మీద అవగాహన కల్పిస్తూ నిర్ధారిత టిబి పేషంట్ లకు దాతల సహకారం తో న్యూట్రీషన్ కిట్స్ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, ,టి. బి. పర్యవేక్షకులు ప్రభాకర్, నాగిరెడ్డి, దయాలన్ , సబ్ యూనిట్ ఆఫీసర్ ఖలీల్ మదనపల్లి టి. బి. యూనిట్ సిబ్బంది శాంతి, వనజ కుమారి, సుశీల, తరుణ్, సునీత, ఆరోగ్య, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# పసుపు అరటి లో అధిక దిగుబడులకై శాస్త్రవేత్తల సూచనలు




**మైదుకూరు, జూన్ 02, ప్రభాతవార్త:**

మండలంలోని ఆదిరెడ్డిపల్లి తిప్పిరెడ్డిపల్లె, జంగంపల్లె, విశ్వనాధపురం, మరియు కేశి లింగాయ పల్లెల్లో వికసిత కృషి సంకల్ప అభయాన్ కార్యక్రమాలలో భాగంగా ముఖ్యమైన ఉద్యాన పంటలైన పసుపు, అరటి, కాయగూరలు మిరప, టమోటా, ఉల్లి, మీద సమగ్ర మేలైన యాజమాన్య పద్ధతులైన విత్తన శుద్ధి, వేసవిలో లోతైనదిగ్గులు, లింగా కర్షణ బట్టల ఉపయోగం, జిగురు అట్టల వినియోగం, సమగ్ర సస్యరక్షణ చర్యలు, రసాయనిక ఎరువుల వినియోగం మొదలైన విషయాల గురించి సవివరంగా తెలియజేశారు. అంతేకాకుండా చిరుధాన్యం అవశ్యకత, రకాలు, యాజమాన్య పద్ధతుల గురించి జాతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ బి సుబ్బరాయుడు, డాక్టర్ జి శ్యాంప్రసాద్, డాక్టర్ ఏవి ఉమాకాంత్ రైతులకు వివరించారు. సుధాకర్ వనిపెంట పశు వైద్య అధికారి పశు పోషణ, యాజమాన్య పద్ధతుల గురించి తెలియజేశారు. ప్రవీణ్ జిల్లా పకృతి వ్యవసాయ అధికారి సిడిపిఎం పకృతి వ్యవసాయ పద్ధతుల గురించి క్లుప్తంగా తెలియజేశారు. వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి, వ్యవసాయ రంగ స్కీములు, విత్తనాల పంపిణీ గురించి తెలియజేశారు. కెవికె శాస్త్రవేత్త మరియు అధిపతి డాక్టర్ యం.బాలకృష్ణ మట్టి నమూనా యొక్క ప్రాధాన్యత ఎరువుల వినియోగం, సమగ్ర పోషక యాజమాన్యం గురించి రైతులకు వివరించారు.డాక్టర్ ఎస్ ఫిరోజ్ హుస్సేన్, అరటి, బొప్పాయి, మిరప, పసుపుల్లో మేలైన యాజమాన్య పద్ధతుల, రకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి, సర్పంచ్ బండి నాగేంద్ర, వివిధ వి ఏ ఏ, వి హెచ్ ఎ ల తో పాటు పెద్ద ఎత్తున రైతు సోదరులు, సోదరీమణులు పాల్గొని సభను జయప్రదం చేశారు.

# కన్నుల పండువగా స్వామివారి కళ్యాణం





**బద్వేలు అర్బన్ ,జూన్ 2, ప్రభాతవార్త :**

పట్టణంలోని నెల్లూరురోడ్డులోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగవరోజు సోమవారం ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఈవో రామలింగారెడ్డి మరియు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలను కన్నుల పండువగా నిర్వహించారు.ఇందులో భాగంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. కార్యక్రమాన్ని తోడేటి గంగయ్య యాదవ్ సతీమణి పెంచలమ్మల కుమారుడు సుబ్బయ్య యాదవ్ సతీమణి తిరుపతమ్మ కుటుంబ సభ్యుల సహకారంతో స్వామివారి కళ్యాణ మహోత్సవం మరియు అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని కాయకర్పూరం అందించి తమ భక్తిని చాటుకున్నారు.అనంతరం పురవీధులలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు.పలువురు భక్తులకు ఆలయ కమిటివారు ప్రత్యేక తీర్థ, ప్రసాదాలను అందించారు. అనంతరం ఆలయ అభివద్ధికి సహకరించిన పలువురిని స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు కొవ్వూరు వెంకట నారాయణరెడ్డి, జొన్నలగడ్డ శ్రీధర్, గాజులపల్లె సుభద్రమ్మ, వేముల సుజాత, గంజికుంట మల్లేశ్వరి, పసుపులేటి సరస్వతి, ఆలయ సిబ్బంది రాజు, సాంబయ్యతో పాటు గోపాల్‌రెడ్డి, జయరామిరెడ్డి, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఆటో, మోటార్ సైకిల్ ఢీ

**దువ్వూరు, జూన్ 02, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరుకు సమీపంలోని ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద జాతీయ రహదారిపై సోమవారం ఆటో మోటార్ సైకిల్ ఢీకొనగా ఒకరికి గాయాలు అయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి.. రాజుపాళెం మండలం వాసుదేవపురం గ్రామానికి చెందిన సంజీవ రెడ్డి అనే వ్యక్తి తన పనిపైన ఆంజనేయ స్వామి దేవాలయం వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా ఆటో ఢీకొంది. దీంతో సంజీవరెడ్డి తలకు తీవ్రమైన గాయాలు అయి తీవ్ర రక్తస్రావం జరిగింది. వెంటనే స్థానిక చికిత్స నిమిత్తం 108 వాహణంలో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అలాగే ఈ ప్రమాదంలో మరో ఇద్దరికి స్వల్ప గాయాలు కూడ అయ్యాయి. సంఘటనా స్థలాన్ని దువ్వూరు పోలీసులు పరిశీలించారు.






# శ్రీ భవానీ శంకరుని తిరుణాల



**చిట్వేలి, జూన్ 2, ప్రభాతవార్త:**

అవధూత శ్రీ శ్రీరాముల తాతచే నక్కలపల్లి గ్రామంలో ప్రతిష్టింపబడ్డ శ్రీ భవాని శంకర స్వామి ఆలయం నందు సోమవారం స్వామివారి తిరుణాల మహోత్సవం ను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలను,అభిషేకాలను అర్చకులు అరవింద్ శర్మ నిర్వహించారు. కట్టా గిరిబాబు కుటుంబ సభ్యులు రాత్రి స్వామి, అమ్మవారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. బుంగటావుల సునీల్ కుటుంబ సభ్యులు అభిషేకం,మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదానంనిర్వహించారు. మంగళవారం తెల్లవారుజామున అగ్నిగుండం, ఉదయం గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మరియు గ్రామస్తులు తెలియపరిచారు.

# శ్రీ నిత్యపూజ స్వామి హుండీ లెక్కింపు

**సిద్దవటం జూన్ 2 ప్రభాతవార్త**



మండలంలోని వంతాటిపల్లి గ్రామ పంచాయతీలోని లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజ స్వామి దేవస్థానానికి సంబందించిన హుండీలను సోమవారం లెక్కించగా 1 లక్ష 08 వేల 353 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి ఎ. శ్రీధర్ తెలిపారు. స్వామి వారి హుండీలో భక్తులు వేసిన కానుకల ద్వారా మార్చి 28 నుంచి జూన్ 02 వరకు ఈ ఆదాయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మదాయశాఖ శ్రీ కొండ గంగమ్మ దేవస్థానము, నంది మండలము కార్య నిర్వహాణాధికారి మారుతి ప్రసాద్, ఆలయ కార్య నిర్వహణాధికారి ఎ. శ్రీధర్, సిద్ధవటం పోలీసులు శివ ప్రసాద్ రెడ్డి, జ్యోతి వెంకట సుబ్బారెడ్డి, ఆలయ సిబ్బంది చంద్ర, అర్చకులు సుబ్రమణ్యం శర్మ, వంతాటి పల్లి గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# నేటి నుంచి కోర్టులో గంగమ్మ జాతర

**మదనపల్లె, జూన్ 2 ప్రభాతవార్త :**



పట్టణంలోని కోర్టులో గంగమ్మ జాతర మంగళ, బుధవారం రెండు రోజులు పాటు ఘనంగా జరగనున్నది. జాతరను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటి సభ్యులు ఏర్పాట్లు చేశారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారుగా కోర్టులో గంగమ్మకు ప్రత్యేక పేరు కలదు. వేలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటారు. మంగళవారం రాత్రి తిరుణాల, బుధవారం పగలుతిరుణాల వైభవంగా జరగనున్నది. గంగమ్మ ఆలయంతో పాటు పట్టనంలోని ప్రధాన వీధులన్నీ విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. గత వారం రోజులుగా అమ్మవారి జాతరకు సంబంధించి కమిటీ సభ్యులు చాటింపు వేశారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం



**పీలేరు జూన్ 2 ప్రభాతవార్త :**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని బాస్కెట్ బాల్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చింతల శ్రీధర్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పీవీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బాస్కెట్ బాల్ జిల్లా సెక్రటరీ రవిచందర్ క్రీడాకారులకు మెళుకువలు, క్రీడలకు సంబంధించిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా రవిచందర్ మాట్లాడుతూ ప్రతి రోజు క్రీడల్లో పాల్గొనడం వలన శరీరం ఉల్లాసంగా, మనిషి ఉత్సాహంగా ఉంటారన్నారు. క్రీడాకారులు పట్టుదలతో రాణిస్తే జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులు అవుతారన్నారు. వాల్మీకిపురంలో శిక్షణ పొందిన ఎంతో మంది క్రీడాకారులు పోలీస్, పిఇటి, పిడి, ఆర్మీ ఉద్యోగాల్లో చేరి మంచి స్థాయిల్లో ఉన్నారన్నారు. ఈ వేసవి శిక్షణా శిబిరంలో 30రోజుల పాటు క్రీడాకారులకు చింతల శ్రీధర్ రెడ్డి నేతృత్వంలో పాలు, గ్రుడ్లు, రొట్టెలు ఉచితంగా అందించి, కోచ్‌లు, సీనియర్ క్రీడాకారులచే శిక్షణ ఇచ్చామన్నారు. అనంతరం క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ సుబ్రహ్మణ్యం, సీనియర్ క్రీడాకారులు శ్రీనివాసులు రెడ్డి, విశ్వనాథ రెడ్డి, నరసింహ శాస్త్రి, చంద్రమోహన్, సాయిభార్గవ్, హేమంత్ యాదవ్, కోచ్‌లు అంజి, కేశవ, అఫ్రోజ్, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అతి చిన్న వయసులోనే అందరి అభిమానాలు చూరగొంటున్న కానాల

**బ్రహ్మంగారిమఠం జూన్ 2 ప్రభాతవార్త :**



అతి చిన్న వయసులోనే కార్యకర్తలను ఆకట్టుకుంటూ దూసుకెళ్తున్న కానాల మల్లికార్జున్ రెడ్డి ఎమ్మెల్యే పుట్టాకు తురుపు ముక్కయ్యేలా ఉన్నాడు అనడంలో సందేహం లేదేమో రాజకీయాల్లోకి వచ్చిన కొద్ది రోజులకే మండలంలో ఆయన అభిమానులను సంపాదించుకుంటున్నాడు అంటే అది ఆయన నేర్పరితన్న, మంచితనమే అనుకోవాలి. ఆయన నవ్వే ఆయనకు బలం అని అందరూ అంటుంటారు.మారుమూల గ్రామమైన రేకులకుంట పంచాయతీలోని డి.అగ్రహారానికి చెందిన కానాల మల్లికార్జున్ రెడ్డి ఒక వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన వాడే.గ్రామం నుంచి వచ్చిన ఆయన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆశయాలకు ఆకర్షితుడై తెలుగుదేశం పార్టీ లో చేరి అది కొద్ది రోజుల్లోనే మండలంలో తనకంటూ ఒక ముద్ర వేసుకున్నాడు. ఇవే కాకుండా ఆయన ఉదార స్వభావంతో కూడా దానధర్మాలు, గుడులకు, దేవాలయాలకు తనకు తోచిన మేరకు ఆర్థిక సాయం అందజేయడంపై కూడా ఆయన అందరి ప్రశంసలు పొందుతున్నాడు.మండలంలో తనకంటూ ఒక స్థానాన్ని సుస్థిరపరచుకొని రాబోవు రోజుల్లో ఏదో ఒక స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి మండల ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో ఉన్నట్లు తెలుస్తుంది.ఈ యువ నాయకునికి బెంగళూరులో పలు కంపెనీలు ఉన్నట్లు కూడా తెలుస్తుంది.మండలంలో ఇలాంటి యువ నాయకులు ముందుకు వచ్చి మంచి కార్యక్రమాలు చేసినట్లయితే మండలం అభివృద్ధి పథంలో పయనించడమే కాకుండా యువతకు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించిన వారవుతారు.

# ఆంధ్రప్రదేశ్ గడ్డ.. జగన్ అడ్డా..

**జమ్మలమడుగు, జూన్ 2, ప్రభాతవార్త:**

మహానాడులో తెదేపా నేతలు కడప అడ్డా జగన్ అడ్డ అని వారు మాట్లాడడం జరిగిందని కానీ ఏపీ గడ్డ జగన్ అడ్డా అని ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 147 హామీలు, సూపర్-6 పథకాలు ఇస్తానని జనాలను నమ్మించి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఒక్క పథకం కూడా అమలు చేయకుండా ప్రజలకు వెన్ను పోటు పొడిచిన కూటమి పాలనను నిలదీస్తున్నానన్నారు. వైసీపీ అధ్యక్షులు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రజల పక్షాన పోరాటానికి జూన్ 4న వెన్నుపోటు దినం పేరుతో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందుకు ర్యాలీగా వెళ్లి ఆర్డీవోకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ర్యాలీ ఉదయం 10 గంటలకు పార్టీ కార్యాలయం వద్ద బయలుదేరి పెద్దపసుపుల మోటు, సంజామల మోటు మీదుగా పాత బస్టాండు నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు జరుగుతుందన్నారు. ర్యాలీ అనంతరం ప్రతి నాయకుడు, కార్యకర్త, అభిమాని పార్టీ కార్యాలయం వద్ద విందు ఉంటుందన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు, పొన్నపురెడ్డి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొని కూటమి ప్రభుత్వం కల్లు తెరిచి ప్రజలకు న్యాయం చేసే విదంగా పోరాటం చేస్తామని పిలుపునిచ్చారు.

# జూన్ 5 గంగమ్మ జాతర.

**చిట్వేలి, జూన్ 2, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కేఎస్ అగ్రహారం గ్రామం నందు గ్రామ దేవత గంగమ్మ జాతరను ఈనెల బుధ, గురువారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామ ఐక్యతను చాటే జాతర సంబరాలలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా శాంతి సామరస్యంతో నిర్వహించుకోవాలని స్థానిక ఎస్సై నవీన్ బాబు గ్రామస్తులకు సూచించారు. చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ప్రజల సంతృప్త స్థాయి పెరిగేలా పీజీఆర్ఎస్ అర్జీలను వేగవంతంగా పరిష్కరించండి

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**రాయచోటి, జూన్ 2 ప్రభాతవార్త**

ప్రజల సంతృప్త స్థాయి పెరిగేలా పీజీఆర్ఎస్ అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారంపై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా సంయుక్త కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, ఎస్ డి సి రాఘవేంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సోలార్ ప్యానల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వరద



**ప్రొద్దుటూరు జూన్ 2 ప్రభాతవార్త**

పురపాలక సంఘం పరిధిలోని హెచ్పిసిఎల్ పెట్రోల్ బంక్ ప్రాంగణంలో గ్రీన్ ఎనర్జీ అభివృద్ధి లక్ష్యంగా ఏర్పాటుచేసిన సౌర విద్యుత్ ప్యానెల్ ను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన సోలార్ వ్యవస్థ ద్వారా పురపాలక సంఘానికి విద్యుత్ దయ్యం పట్టించడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. 10 కిలోవాట్ల సోలార్ వ్యవస్థ ద్వారా ప్రతి రోజు 40 యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుందన్నారు సోలార్ ప్యానల్స్ కు సగటు జీవితకాలం 25 సంవత్సరాలుగా ఉంటుందని తద్వారా దీర్ఘకాలిక ప్రయోజనాలు సమకూరనున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం ఆరు లక్షల 70 వేలు కాగా అందులో 2 లక్షల రూపాయలు హెచ్పీసీఎల్ కంపెనీ 2 లక్షలు సబ్సిడీ అందించింది అన్నారు. ప్రొద్దుటూరు పట్టణంలోని ప్రజలకు ఆలోచించి ప్రతి ఒక్కరు సోలార్ విద్యుత్ ప్యానల్ ఏర్పాటు చేసుకొని పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మీ మల్లికార్జున, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అందరం బాధ్యత వహిద్దాం



**పీలేరు జూన్ 2 ప్రభాతవార్త :**

క్షయ రహిత పీలేరు కోసం అందరం బాధ్యత వహిద్దామని పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి వైద్యాధికారిణి డాక్టర్ నాగవేణి, తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ రమేష్ రెడ్డి తెలిపారు. సోమవారం పీలేరులో జరిగిన టిబి ముక్తభారత్ అభియాన్ విస్తృత క్యాంపెయిన్ ప్రారంభోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలను ముందస్తుగా గుర్తించే అవగాహనతో టిబి వ్యాధిని అంతం చేయడం సాధ్యమన్నారు. ఆరోగ్యకర అలవాట్లు ప్రజల్లో కల్పిస్తూ పోషకాహార లోపాలు, మధుమేహం, హెచ్ఐవి, ధూమపానం, మద్యపానం, టిబి వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులను, హానికర అలవాట్లున్న వారిని గుర్తించి, వ్యాధి నిర్ధారణ, తక్షణ చికిత్స, కోసం అందరూ పాటుపడాలని చెప్పారు. అప్పుడే వ్యాధులు, మరణాలు భారీగా తగ్గి 2030 నాటికి టిబి రహిత భారతదేశం సాధ్యపడుతుందని తెలియజేశారు. టిబి అంతం అందరి పంతం అన్న నినాదాలతో టిబి పర్యవేక్షకులు పవన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, అనంతరం అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ రెడ్డి, డాక్టర్ రాధా మాధవి, సిహెచ్ఓ జయలక్ష్మి, పర్యవేక్షకులు కుసుమ కుమారి, పవన్, మోహన్, శ్రీను, తలుపుల, రేగళ్ళు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏఎన్ఎం లు, సిహెచ్ఓలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి

**మదనపల్లె, జూన్ 2 ప్రభాతవార్త :**

అర్హులైన పేదలనందరికి పట్టణాల్లో 2సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3సెంట్లు చొప్పున ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవాన్వలని, సూపర్‌సిక్స్ హామీలు అమలు చేయాలని సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, క్రిష్ణప్ప, నియోజకవర్గ కార్యదర్శి మురళిలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. పేదలకు ఇస్తామని చెప్పిన ఇంటిస్థలాల హామీలను తుంగలో తొక్కిందన్నారు. ఎన్నికల ప్రచారంలో కూటమి ప్రభుత్వం మదనపల్లెను జిల్లాగా ప్రకటిస్తామని, కడప, బెంగుళూరు రైల్వేలైన్ మదనపల్లె మీదుగానే కొనసాగిస్తామని, బిటికళాశాలను యూనివర్శిటిగా చేస్తామని హామీలు ఇచ్చారే తప్పా అమలు పరచలేదన్నారు. మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి పట్టణాల్లో అర్హులైన పేదలకు 2సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3సెంట్లు ఇళ్ళస్థలాలను ఇచ్చి, మదనపల్లెను జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు చంద్ర, సూరి, దేవా, తిరుమల, మస్తాన్, వాసు, తదితరులు పాల్గొన్నారు.

